జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 5 జూన్ 2026 | సంపుటి : 14 | సంచిక : 276 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

## వికారాబాద్‌లో 101 ప్రీ-ప్రైమరీ పాఠశాలలు ప్రారంభం!

**- మహిళలకు ఉద్యోగ అవకాశాలు : జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని**



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ జీరో04(ప్రజా జ్యోతి):**

వికారాబాద్ జిల్లాలో మహిళలకు భారీ ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వచ్చాయి. జిల్లా విద్యాశాఖ 2026-27 విద్యా సంవత్సరానికి గాను 101 ప్రీ-ప్రైమరీ పాఠశాలలను మంజూరు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ విద్యా సంవత్సరంలోనే ఈ పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఉన్న ఈ పాఠశాలల్లో ఇన్స్ట్రక్టర్ తో పాటు ఆయా పోస్టులను అత్యవసరంగా భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని తెలిపారు ఇన్స్ట్రక్టర్ పోస్టులకు: ఇంటర్మీడియట్‌తో పాటు డీఎడ్ లేదా ఈసీఈ సర్టిఫికెట్ ఉన్న వారికి ప్రత్యేక ప్రాధాన్యం. ఆయా పోస్టులకు: కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి. ఇంకా ముఖ్యంగా, ఈ రెండు పోస్టులకు కూడా పాఠశాల ఉన్న గ్రామానికి చెందిన వారే అర్హులు. దీనికి సంబంధించిన నివాస ధ్రువీకరణ పత్రాన్ని మండల తాసిల్దార్ నుండి పొందించి దరఖాస్తుతో జతచేయాలి. అప్లికేషన్‌పై అభ్యర్థి ఫోటోను తప్పనిసరిగా అతికించాలి. ఈ అవకాశాలు పూర్తిగా మహిళలకే పరిమితం. వయస్సు: 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. దరఖాస్తులను సంబంధిత ప్రీ-ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి లేదా మండల విద్యాధికారికి సమర్పించాలి. దరఖాస్తుల స్వీకరణ తేదీలు: జూన్ 5, 2026 నుండి జూన్ 10, 2026 వరకు మాత్రమే. మరిన్ని వివరాలకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు లేదా మండల విద్యాధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : ఆర్బిఎల్ అధినేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి





**బషీరాబాద్ జూన్ 4 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల కేంద్రంలో అజయ్ ప్రసాద్ తండ్రి కీ.శే.కిషన్ ప్రసాద్ గారి జ్ఞాపకార్థం నిర్వహించిన బిపిఎల్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ముగింపు మరియు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీనన్న యువకులను ఉద్దేశించి మాట్లాడారు యువకులు క్రీడలు ఆడాలని ,చదువుతో పాటు క్రీడల్లో చురుక్క ఉండాలని,క్రీడలతో శారీరకంగా మరియు మానసికంగా ప్రశాంతత లభిస్తుందని అన్నారు . అదేవిధంగా అజయ్ ప్రసాద్ మరియు బషీరాబాద్ యువకుల కోరిక మేరకు బషీరాబాద్ మండలంలో ఒక మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.యువకులు అందరూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని క్రీడలు ఆడాలని పిలుపునిచ్చారూ. అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ యువకుల కోసం తాను ఎల్లప్పుడూ తోడు ఉంటానని ఇలాంటి టోర్నమెంట్లు ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని అదేవిధంగా మన బషీరాబాద్ మండలానికి ఎమ్మెల్యే సహకారం తో మరియు శ్రీనన్న తోడుతో యువకుల కోసం ఒక మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బషీరాబాద్ మండలం అభివృద్ధిలో ముందుకు సాగుతుంది అని అన్నారు . ఈ టోర్నమెంట్లో కేఎస్బి వారియర్స్ జట్టు మొదటి బహుమతి సాధించింది మరియు రాయల్స్ జట్టు రెండవ బహుమతి సాధించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ,యువ నాయకులు ,మరియు క్రీడాకారులు ,యువకులు పాల్గొన్నారు .

## శ్రీ దుర్గా బార్ అండ్ రెస్టారెంట్‌లో కుళ్లిపోయిన ఆహారం

**-మున్సిపల్ అధికారుల తనిఖీలలో బయటపడ్డ నిజాలు**

**-ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం.. -మద్యం ప్రియులకు చేదు నిజం**

**-సీరియస్ గా తీసుకున్న మున్సిపల్ అధికారులు**

**తాండూరు జూన్ 4 ప్రజా జ్యోతి**



వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారులోని శ్రీ దుర్గా బార్ అండ్ రెస్టారెంట్లో కుళ్ళిన మాంసాహారం నిల్వను మున్సిపల్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం చేసిన తనిఖీలలో ఆశ్చర్యకరమైన నిజాలు బయటపడ్డాయి. దీంతో సీరియస్గా తీసుకున్న మున్సిపల్ శాఖ అధికారులు నిర్వాహకులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇంత ఘోరమా ఇలాంటి భోజనాన్ని ఎలా వడ్డీస్తారు అని హెచ్చరించారు. హోటల్ నిర్వాహకుల తీరుపై మున్సిపల్ శాఖ అధికారులు సీరియస్ తీసుకున్నారు. ఇలా కుళ్ళిపోయిన ఆహారంతో ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని ఆహార భద్రతా నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించినట్లు గుర్తించిన అధికారులు హోటల్ యజమానిపై తీవ్ర స్థాయిలో హెచ్చరికలు తయారు చేశారు. అన్ని ఆహార పదార్థాలను సేకరించిన అధికారులు పరీక్షలకు పంపిస్తామని చెప్పారు. ఈ తనిఖీలలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ రాములు, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ ప్రవీణ్ కుమార్, శానిటరీ జవాన్స్ తదితరులు ఉన్నారు.

## బషీరాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

**బషీరాబాద్ జూన్ 4 ప్రజా జ్యోతి**





బషీరాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు కొత్త విద్యా సంవత్సరానికి అవసరమైన పాఠ్య పుస్తకాలను ఎంఈఓ కార్యాలయం నుండి వివిధ పాఠశాలలకు గురువారము మండల విద్యాధికారి దూసరాములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు అవసరమైన పుస్తకాలను, సుమారు 30 వేల పైన నోట్ బుక్స్ సమయానికి అందజేస్తున్నామని అన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలను స్వాధీనియోగం చేసుకొని విద్యలో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు నాణ్యమైన బోధనా అందించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు ఉచిత బుక్స్ నోట్స్ మధ్యాహ్న భోజనం ఉచిత దుస్తువులు ప్రభుత్వమే అందిస్తుంది నాణ్యత గల బోధన ఉంటుంది కాబట్టి ఐదు సంవత్సరాల నుండి 14 సంవత్సరాలన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎమ్మార్సీ సిబ్బంది దత్తాత్రేయ కమల్ తదితరులు పాల్గొన్నారు



## కురుమిద్దలో రసాభాసగా మారిన గ్రామసభ

**గ్రామసభను అడ్డుకున్న ఫార్మా బాధిత రైతులు**

**ఫార్మా సమస్యలపై అధికారులను నిలదీసిన రైతులు**

యాచారం, జూన్ 04 (ప్రజాజ్యోతి): ఫార్మా బాధిత గ్రామం కురుమిద్దలో గ్రామసభలో ఫార్మా రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. గ్రామసభల మొదటి రోజే ఫార్మా బాధిత గ్రామంలో అధికారులను అడ్డగించి గ్రామసభను గ్రామానికి చెందిన రైతులు బహిష్కరిస్తున్నామని చెప్పారు. ఫార్మాసిటీ సమస్యలపై ఫార్మ బాధిత రైతులు అధికారులను నిలదీశారు. ఫార్మా పనుల పేరుతో కనీసం రైతులకు ముందస్తు సమాచారం లేకుండా పనుల పేరుతో రైతులకు అవరోధం కలిగిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పొలాల్లో విద్యుత్ సరఫరాను తొలగించి మూగజీవాలైన పశువులు దాహం తీర్చుకోనివ్వడం లేదని పశువుల పాకలని ధ్వంసం చేస్తున్నారని ఇది అధికారుల అమానవీయ చర్యలకు పరాకాష్ట అన్నారు. మరోవైపు తమ భూములకు పూర్తి పరిహారం ఇవ్వకుండానే భూములను చదును చేస్తున్నారని ఇది ముమ్మాటికి చట్ట ఉల్లంఘనే మండిపడ్డారు. రైతుల భూములను నిషేధిత జాబితాలో ఉంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సమాచారం ఇవ్వకుండా దొంగ చాటున పనులు చేపడుతున్నారని అన్నారు. వీటన్నిటి నేపథ్యంలోనే గ్రామసభను బహిష్కరిస్తున్నామని రైతులు పేర్కొన్నారు.

## అమీర్ పేటలో ఘోర అగ్ని ప్రమాదం

# 20కిపైగా దుకాణాలు దగ్ధం




**హైదరాబాద్ :** హైదరాబాద్ సిటీ నడిబొడ్డు అమీర్‌పేటలో మెయిన్ రోడ్డులో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. మైత్రీవనం సమీపంలో మెయిన్ రోడ్డుపైనే ఉన్న ఓ బొమ్మల దుకాణంలో మంటలు చెలరేగాయి. అవి ఆర్పేలోపు మొత్తం ఆ బిల్డింగ్‌లో ఉన్న అని దుకాణాలకు వ్యాపించాయి. చుట్టుపక్కల షాపులు అన్నీ అగ్నికి ఆహుతైపోయాయి. భారీగా ఎగసిపడుతున్న మంటలు కమ్ముకున్న పొగతో ఆ ప్రాంతంలో గందరగోళం నెలకొంది.బొమ్మల దుకాణంలో చెలరేగిన మంటలు పక్కనే ఉన్న ఖాఫీ ఫ్యాషన్స్ అనే బట్టల దుకాణానికి అంటుకోవడంతోనే మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడ్డాయి. మొత్తం బిల్డింగ్ మంటలు వ్యాపించాయి. బిల్డింగ్ మొత్తం నిలువెల్లా తగలబడిపోయింది. భగభగ మండే మంటలతో దగ్గరకు వెళ్లటానికి సైతం అగ్నిమాప సిబ్బంది భయపడిపోయారు. బిల్డింగ్ మొత్తం మంటల్లో కాలిపోతున్న విజువల్స్ చుట్టు పక్కల వాళ్లను భయాందోళనలకు గురి చేశాయి. మూడు అంతస్తుల ఈ బిల్డింగ్ మొత్తం కాలిబూడిద అయ్యింది. ఈ బిల్డింగ్ చుట్టూ హోటళ్లు, రెస్టారెంట్లు, కంప్యూటర్ షాపులు, సెల్ ఫోన్ షాపులు ఇలా చాలా షాపులు ఉన్నాయి. వీటిలో 20కిపైగా షాపులు కాలిబూడిదైనట్టు తెలుస్తోంది. మండే ఎండలకు మంటలు చుట్టుపక్కల ఉన్న షాపులకు వ్యాపించాయి. మంటల ధాటికి చుట్టుపక్కల ఉన్న వ్యాపారులు అందరూ వారి షాపుల్లోని విలువైన వస్తువులను బయటకు తీసుకొచ్చి.. అక్కడి నుంచి పరుగులు తీశారు.

**భారీగా ట్రాఫిక్ జామ్**

విషయం తెలిసిన వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీసులు స్పాట్ కు చేరుకున్నారు. చుట్టుపక్కల ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. ఖాఫీ ఫ్యాషన్స్ షాపులో అన్నీ దుస్తులు కావటంతో మంటల స్థాయిలో తీవ్రంగా ఉందంటున్నారు అధికారులు. పొగ, మంటలు కారణంగా ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పరిస్థితి చేయి దాటిపోకుండా ఉండేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆ మార్గంలో వచ్చే వాహనాలను దారి మళ్లించారు. ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యం

**రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ఽరోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి**

**గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు గ్రామంలో ఉన్న బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివరణకు కృషి చేయలి**

**మాధకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి**

**తంగళ్ళపల్లి మండలం తదూర్ గ్రామ సభలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**రాజన్న సిరిసిల్ల :** ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షితమైన, శాంతియుతమైన సమాజ నిర్మాణం సాధ్యమని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్ళపల్లి మండలం తదూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామస్తులతో ముచ్చటించి వారి సమస్యలు తెలుసుకొని పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ఽరోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నరు. వాహనదారులు తమ స్వీయారక్షణార్ధం,కుటుంబ క్షేమం కొసం తప్పని సరిగా హెల్మెట్ సిట్ బెల్ట్ ధరించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నపడం, ర్యాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని,మైనర్ డ్రైవింగ్ పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు గ్రామాల్లో ఉన్న రహదారి భద్రతా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీల పాత్ర కీలకమని తెలిపారు. మహిళలు, యువతులు, బాలికలు జిల్లా షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కూల్, కాలేజ్,పని చేసే ప్రదేశాల్లో మహిళలు విద్యార్థినులు ఏమైనా ఇబ్బందులు ఎదురుకుంటే నిర్భయంగా షి టీమ్ నంబర్ 87126 56425 నంబర్ ని సంప్రదించాలని సూచించారు.భరోసా కేంద్రం ద్వారా లీగల్, వైద్య సహాయం, మానసిక కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని తెలిపారు.మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తు మాధకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ ఉపేందర్ చారి, వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు

# అంగన్‌వాడీల్లో జూన్ 12 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకం..


## చిన్నారుల పోషకాహారానికి తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల పోషకాహార స్థాయిని మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల్లో జూన్ 12 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తొలి దశలో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.ఈ పథకం కింద అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రతిరోజూ ఉప్మా లేదా కిచిడీతో పాటు పాలు అందించనున్నారు. ఇప్పటికే మధ్యాహ్న భోజనం, గుడ్లు, ఇతర పోషకాహార పదార్థాలు అందుతున్న నేపథ్యంలో ఉదయం అల్పాహారం కూడా అందించడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది.రాష్ట్రంలో ముఖ్యంగా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల్లో రక్తహీనత, తక్కువ బరువు, ఎదుగుదల లోపం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు చెబుతున్నారు. ఉదయం పూట ఖాళీ కడుపుతో కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, శారీరక ఎదుగుదల మెరుగుపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.అయితే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర ఎండల నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రకటించిన వేసవి సెలవులను జూన్ 10 లేదా 12 వరకు పొడిగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. సెలవుల పొడిగింపు నిర్ణయం తీసుకుంటే బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు తేదీలో కూడా మార్పులు జరిగే అవకాశం ఉందని సమాచారం.అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం చేయడం, చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందించడం, బాలల ఆరోగ్య సూచీలను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. పైలట్ ప్రాజెక్ట్ ఫలితాలను పరిశీలించిన అనంతరం రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ పథకాన్ని విస్తరించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## బషీరాబాద్ మార్కెట్ కమిటీ జేఎం ఎస్ గా బి నవనీత బాధ్యతలు స్వీకరణ

**బషీరాబాద్ జూన్04 ప్రజా జ్యోతి**



బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ జూనియర్ మార్కెట్ సూపర్వైజర్ ( జేఎంఎస్)గా నవనీత బాధితులు స్వీకరించారు. వికారాబాద్ మార్కెట్ నుంచి బదిలీపై బషీరాబాద్ మార్కెట్ కమిటీ వచ్చి హామీ నూతన బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధిని నిర్వహిస్తున్న జేఏఎం రాములు, కుల్కచర్ల మండలానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో నవనీత నియమితులయ్యారు. ఈ సందర్భంగా బి నవనీత మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ కమిటీ సేవలను సమర్థవంతంగా అందిస్తామని రైతుల సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. రైతు ప్రయోజనాలే తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

## బషీరాబాద్ మండలంలో నాలుగు పాఠశాలలకు ప్రీ ప్రైమరీ స్కూల్ మంజూరు

**బోధనకు కావలసిన విద్య అర్హతలు**

**ఎంఈఓ దూసరాములు**




**బషీరాబాద్ జూన్ 4 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలకు ప్రీ ప్రైమరీ (బాలవాటిక) తరగతులు మంజుల అయినట్లు మండల విద్యాధికారి ఎంఈఓ దూసరాములు తెలిపారు. మైల్వార్ ప్రాథమిక పాఠశాల బాలుర, బషీరాబాద్ ప్రాథమిక పాఠశాల ఓల్డ్ ఎమ్మార్వో ఆఫీస్, ప్రాథమిక పాఠశాల కోర్విచ్చేడ్ విలెజ్ ,ప్రాథమిక పాఠశాల కోర్విచ్చేడ్( గని ) పై ప్రీ ప్రైమరీ సెక్షన్స్ లో క్రింది పోస్టుల నియామకం కొరకు దరఖాస్తులను ఆ యా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తేది 05.06.2026 నుండి 08.06.2026 వరకు అందించవచ్చు.అందరు మహిళలు /స్థానికులు అయి ఉండాలి 1.ఇన్స్ట్రక్టర్ :అర్హతలు 1.ఇంటర్ 2.నివాస ధ్రువపత్రం (తహసీల్దార్ గారిచే ) 3. పదవ తరగతి మార్క్స్ మెమో 4.ఐ. జు౦/ఎస్ 5.బోనాఫైడ్, ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ,6. కులం సర్టిఫికెట్ (తహసీల్దార్ గారిచే ) 7.ఆధార్ 8.అప్లికేషన్ రెండు ఫోటోలతో ఆయా :అర్హతలు1. ఏడవ తరగతి మెమో 2.ఆధార్ ప్రధానోపాధ్యాయుల వద్ద దరఖాస్తు చేసుకోగలరు. మండల విద్యాధికారి దూసరాములు తెలిపారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు

**తెలిపిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ధోరెటి సుధాకర్**



**బంట్వారం జూన్ 4 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ధోరెటి సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి చిరు బహుమానం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత జనం మెచ్చిన నేత ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.

## ఈ నెల 7న బిఎల్ఓలకు శిక్షణ తరగతులు

**-ఎస్ఐఆర్ కు కాంగ్రెస్ పార్టి సంపూర్ణ మద్దతు**

**-ఎస్ఐఆర్ నియోజకవర్గం ఇంచార్జి పురుషోత్తం రావు**




**తాండూరు జూన్ 4 ప్రజా జ్యోతి:-** ఈనెల 7న తాండూర్ నియోజకవర్గ స్థాయి బిఎల్ఓ ల( కాంగ్రెస్ పార్టీకి చెందిన )ఎస్ఐఆర్ సిబ్బంది కి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎస్ ఐ ఆర్ తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

టీపీసీసీ అధిష్టానం సూచనల మేరకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల ప్రకారం గురువారం నాడు తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాండూర్ నియోజకవర్గ (సర్ ) కన్వీనర్ కరణము పురుషోత్తం రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించిన్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా సర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రెవిజన్ ) కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ ద్వారా నియమించిన బిఎల్ఓ లకు ఈ నెల 7న పట్టణంలోని తులసీ గార్డెన్స్ లో శిక్షణ తరగతులు జరుగుతాయని ప్రకటించారు.


ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సర్ రాష్ట్ర కన్వీనర్,పరిగి ఎమ్మెల్యే టి.రాం మెహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారసింగ్, పాల్గొంటారని చెప్పారు.

ఈ సమావేశంలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు , మున్సిపాల్ వైస్ చైర్మన్, మర్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ చైర్మన్స్,వైస్ చైర్మన్స్,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో ఎబోలా వైరస్ కలకలం







**విమానాశ్రయంలో విస్తృతంగా థర్మల్ స్క్రీనింగ్**

**విదేశాలను చూసిన ప్రతి ఒక్కరికి వైద్య ఆరోగ్యశాఖ స్క్రీనింగ్**

**రాజేంద్రనగర్, జూన్ 04 (ప్రజా జ్యోతి)** ప్రపంచవ్యాప్తంగా ఎబోలో వైరస్ తీవ్ర కలకాలం సృష్టించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం కూడా అలర్ట్ శంషాబాద్ విమానాశ్రయంలో థర్మల్ స్క్రీనింగ్ ఏర్పాటు చేసింది.దవిమానాశ్రయంలో ఏర్పాటు చేసిన థర్మల్ స్క్రీనింగ్ చేస్తుండగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ వైరస్ హిస్టరీ కలిగి ఉన్న ఓ విదేశీయుడిని అధికారులు గుర్తించారు. గురువారం సుడాన్ దేశం నుంచి వచ్చిన ప్రయాణి కుడు మహమ్మద్ గతంలో ఎబోలా వైరస్ బారిన పడ్డాడని గుర్తించారు. ఎయిరోపోర్టులో ఏర్పాటు చేసిన స్కానర్ ద్వారా అతడికి ఎబోలా వైరస్ లక్షణాలు ఉన్నాయని గుర్తించిన అధికారులు వెంటనే అతన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వార్డులో ఉంచారు. నిర్ధారణ పరీక్షల కోసం అతడి శాంపిల్స్ను సీసీ థర్మల్ స్క్రీనింగ్ ప్రోగ్రెస్ ఆరోగ్య స్క్రీనింగ్ ఎంబీకి పంపించారు. ప్రస్తుతం ఎబోలా వైరస్ మధ్య ఆఫ్రికా దేశాలైన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో అత్యంత వేగంగా విస్తరిస్తోంది. ఈ వైరస్ వ్యాప్తి తీవ్రత దృష్ట్యా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే దీనిని 'గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ'గా ప్రకటించింది. వైరస్ విషయంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. అత్యవసరమైతే తప్ప కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు ప్రయాణాలు చేయొద్దని హెచ్చరించారు.

# విద్యార్థులలో సృజనాత్మకత, క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు శిక్షణ కార్యక్రమాలు కీలకపాత్ర







**----రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వాహన**

**ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు జ్ఞాపికలు, మెమొంటోలు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జోనల్ కమిషనర్ చంద్రకళ**

**రాజేంద్రనగర్, జూన్ 04 (ప్రజా జ్యోతి)** విద్యార్థులలో సృజనాత్మకత, క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు శిక్షణ కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ 2026 ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం శంషాబాద్ జడ్పీహెచ్ఎస్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళతో కలిసి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాజరైన సమ్మర్ క్యాంపులో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా స్ఫూర్తి కి పెద్ద పీట వేశారన్నారు దానిలో భాగంగానే విద్యార్థులకు సమ్మర్ క్యాంపులో క్రీడా పోటీలు నిర్వహించి వారికి బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత, క్రీడా స్ఫూర్తి,నాయకత్వ లక్షణాలు మరియు సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు.

**జోనల్ కమిషనర్ చంద్రకళ మాట్లాడుతూ**

వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులకు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాస శిక్షణలు మరియు వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. సమ్మర్ క్యాంపుకు విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, నాయకులు గణేష్ గుప్తా, బండి గోపాల్ యాదవ్, మహేందర్ రెడ్డి, జహంగీర్ ఖాన్, అయిల్ కుమార్,అంజద్, ప్రభాకర్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మంగళారం గ్రామసభలో రైతు రిజిస్ట్రీపై అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి







**ప్రతి రైతు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలి -- అధికారులకు ఆదేశాలు**

**రైతు సంక్షేమ పథకాల లబ్ధికి రిజిస్ట్రీ నమోదు తప్పనిసరి**

**మొయినాబాద్, జూన్ 4 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని గ్రామసభ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి పాల్గొని రైతు రిజిస్ట్రీ (ఫార్మర్ రిజిస్టరీ) మరియు ఫార్మర్ ఐడీ నమోదుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. రైతులకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, పెట్టుబడి సహాయం, పంటల ప్రోత్సాహకాలు తదితర ప్రయోజనాలు సకాలంలో అందాలంటే రైతు రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరిగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఒక గుంట భూమి ఉన్న రైతు కూడా రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకుని ఫార్మర్ ఐడీ పొందాలని సూచించారు. గ్రామాల్లో ఇంకా నమోదు చేయించుకోని రైతులను గుర్తించి, నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి అర్హ రైతుకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సార్ 2026) కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వాతావరణానికి అనుకూలమైన పంటలను సాగు చేయాలని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనల మేరకు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని చంద్రారెడ్డి తెలిపారు. రైతు రిజిస్ట్రీ ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధి పారదర్శకంగా, వేగవంతంగా అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్‌రావు, తహసీల్దార్, గౌతమ్ కుమార్, ఎంపీడీవో, హిమబిందు, మండల వ్యవసాయ అధికారి అనూరాధ, మండల పంచాయతీ అధికారి, ఎంపీ ఓ, వెంకటేశ్వరరెడ్డి,ఇతర మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్ తలారి లక్ష్మి, ఉప సర్పంచ్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, వార్డు సభ్యులు, రైతులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా లక్ష్మారెడ్డి





**రాజేంద్రనగర్, జూన్ 04 (ప్రజా జ్యోతి)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇంటి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా జి. లక్ష్మా రెడ్డిని నియమిస్తూ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు నార్సింగి డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహించిన కృష్ణ మోహన్ రెడ్డి రాష్ట్ర మున్సిపల్ శాఖ జయంతి డైరెక్టర్గా బదిలీ అయిన సందర్భంగా ఆయన స్థానంలో నర్సింగే డిప్యూటీ కమిషనర్ గా లక్ష్మా రెడ్డిని నియమించారు. నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా గురువారం జి. లక్ష్మారెడ్డి సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డికి జిహెచ్ఎంసి ఉద్యోగులు బుకేలు ఇచ్చి స్వాగతం పలికారు.

## పద్మశ్రీ డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డికి ఘన సన్మానం



**హైదరాబాద్, జూన్ 04 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో ప్రముఖ ఆంకాలజిస్ట్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డిని గురువారం అపోలో ఆసుపత్రిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు అనంతరం తనపై మరింత బాధ్యత పెరిగిందని, క్యాన్సర్ రోగ రహిత సమాజం కోసం అధునాతన చికిత్సల ద్వారా సేవలు కొనసాగిస్తానని తెలిపారు. క్యాన్సర్ లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్సా విధానాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా క్యాన్సర్ రోగులకు సేవలందిస్తున్న డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి వైద్య రంగంలో విశిష్ట కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం ఆయనకు శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కే.జోజిరెడ్డి, ప్రొ.అక్తర్ అలీ, బల్వంత్ రెడ్డి, బి.సంపత్ కుమార్, మధుబాబు, కె.రవీందర్, విద్యాసాగర్, ఎన్.రమణ, జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, నర్సింగ్ రావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## రఘునాథ్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**శేరిలింగంపల్లి,జూన్ 04 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ ని తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన శ్రామిక శక్తి ఆవార్డు గ్రహీత రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు, టిపిసిసి లేబర్ సెల్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి,టిపిసిసి లేబర్ సెల్ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరమల్ల వీరేందర్ గౌడ్,శ్రామిక శక్తి అవార్డు గ్రహీత టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఏ- బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉయ్యూరు శ్రీదేవి,శ్రామిక శక్తి అవార్డు గ్రహీత" టీపీసీసీ లేబర్ సెల్ శేరిలింగంపల్లి నియోజక వర్గం అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి,టిపిసిసి లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దంగుల తిరుపతి రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. మోసిన్ పటేల్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కుమార్ సాగర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు

**- తెలిపిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, జూన్ 04 (ప్రజాజ్యోతి):** తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. మునుముందు ఉన్నత పదవులు రావాలని మన స్ఫూర్తిగా భగవంతున్ని వేడుకు న్నారు. బడుగు బలహీన వర్గాలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, వర్గాల రాజ్యాధికారం దిశగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేయాలని బీసీ కులాల తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు బేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (ఆర్టీసీ) ఎంప్లాయ్ లీడర్,మహాత్మ గాంధీ బస్సు స్టేషన్ ఎంప్లాయ్ జె. జంగయ్య యాదవ్, రాజు గౌడ్, కృష్ణ ముదిరాజ్,నాయి బ్రాహ్మణ అశోక్,రజక సంఘం కిషోర్ మరియు బీసీ కుల సంఘ నాయకులు పాల్గొని గడ్డం ప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు

**- సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్**




**యాచారం, జూన్ 04 !(ప్రజాజ్యోతి):** 99 రోజుల ప్రణాళికలో భాగంగా మేడిపల్లి నక్కర్తలో గురువారం గ్రామపంచాయతీ కార్యా లయం వద్ద సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వ ర్యంలో గ్రామసభ నిర్వ హించారు. సమావేశంలో నిర్దేశించిన పలు అంశాలపై చర్చించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలతో చర్చించినట్లు చెప్పారు. వర్షాకాల సన్నదత నేపథ్యంలో ప్రధానంగా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ, రైతుల రిజిస్ట్రేషన్, వనమహోత్సవం, వర్షం నీటిని భవిష్యత్తు తరాలకు నిలువ చేయడం (వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్) ఓటరు జాబితా సవరణ ఇతర అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నక్కపల్లి స్వరూప, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి లత, అధికారులు పాల్గొన్నారు.

# బాకారం జాగీర్ గ్రామసభలో పరిశుభ్రతపై అవగాహన

వర్షాకాల వ్యాధుల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సర్పంచ్ వెంకటేష్ గౌడ్
ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని సూచన
సార్-2026లో అర్హులంతా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి
రైతు రిజిస్ట్రీ నమోదు, ఫార్మర్ ఐడీ పొందాలని పిలుపు
గ్రామంలో వాటర్ ఫిల్టర్‌కు నూతన కార్డు విధానం ప్రారంభం
రూ.5కే 20 లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి
గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం: గ్రామసభలో నిర్ణయాలు






**మొయినాబాద్, జూన్ 4 (ప్రజా జ్యోతి):**౦99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మొయినాబాద్ మండలంలోని బాకారం జాగీర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన గ్రామ కార్యదర్శి శివశంకర్ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, ఓటరు నమోదు, రైతు రిజిస్ట్రీ మరియు తాగునీటి సదుపాయాలపై విస్తృత అవగాహన కల్పించారు. సర్పంచ్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నీటి నిల్వలు తగ్గి దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచితే అంటువ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సార్-2026) కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలోని రైతులు భూమి విస్తీర్ణంతో సంబంధం లేకుండా రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకుని ఫార్మర్ ఐడీ పొందాలని కోరారు. ఇంకా నమోదు కాని రైతులు త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని వాటర్ ఫిల్టర్ కేంద్రంలో నూతన కార్డు విధానాన్ని సర్పంచ్ ప్రారంభించారు. గ్రామ ప్రజలకు రూ.5కే 20 లీటర్ల స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. కార్డు పొందేందుకు గ్రామపంచాయతీ కార్యాలయంలో రూ.150 చెల్లించి పేరు నమోదు చేసుకుని రీచార్జ్ చేసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శివశంకర్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ బిల్డర్ ఫెడరేషన్ అత్యవసర సమావేశం

**-అసోసియేషన్ ప్రెసిడెంట్ సి ప్రభాకర్ రావు అసోసియేషన్ ప్రతినిధులు మిరియాల రాఘవరావు**



**శేరిలింగంపల్లి, జూన్ 04 (ప్రజాజ్యోతి):** తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక వర్గము 3 -6- 2026 అత్యవసర సమావేశము నిర్వహించింది. ఈ సమావేశంలో ప్రస్తుతం నిర్మాణదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కూలంకుషంగా చర్చించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ సి. ప్రభాకర్ రావు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రస్తుత మార్కెట్లో సెంట్రింగ్ కార్మికుల రేట్లు వ్యవహారంలో సెంట్రింగ్ కార్మికులు సైట్లు దగ్గరికి వచ్చి బిల్డర్స్ అసోసియేషన్ వారు రేట్లు పెంచినట్లుగా చెబుతూ వారి యొక్క అగ్రిమెంట్ పేపర్లు పట్టుకుని అందరూ సంతకం పెట్టాలని కోరుతున్నట్లుగా తమ దృష్టికి వచ్చినట్టుగా అసోసియేషన్ సభ్యులకు తెలియపరిచారు. వారు మాట్లాడుతూ... హైదరాబాదులోని ఏ అసోసియేషన్స్ అనగా క్రెడాయ్,నేరేడుకో అలాగే టి. బి.ఎఫ్ ప్రతినిధులు ఎవరు కూడా రేట్లు పెంచినట్టుగా ఎక్కడ ఎవరికి చెప్పి ఉండలేదని తెలియపరిచారు.ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సెంట్రింగ్ కాంట్రాక్టర్ల రేట్లు పెంపుని వ్యతిరేకిస్తూ,సెంట్రింగ్ కాంట్రాక్టర్ల మిగిలిన కోరికలు అయిన హెల్త్ కార్డు విషయంలో కానీ ఈ.ఎస్.ఐ వ్యవహారంలో కానీ అదేవిధంగా కార్మికులకు ఏమైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వం నుంచి పొందే ఏదైనా ఎక్స్గ్రేషియా విషయంలో కానీ అన్ని అసోసియేషన్లు కార్మికులకి అండగా ఉండి చేయూతనందిస్తామని తెలియపరిచారు.ప్రస్తుత రేట్లు పెంపుదల అనేది ఎవరి వ్యక్తిగతం వారిది కానీ అసోసియేషన్లు ఎవరికి ఎటువంటి బాధ్యత లేదని నచ్చిన వాళ్ళు వాళ్లకు తోచిన రేటు పెంచి వారి యొక్క కాంట్రాక్టర్ తో మాట్లాడుకోవాల్సిందే గాని ఏ ఒక్క అసోసియేషన్ పెంపును సమర్థించలేదని తెలియపరిచారు.అదేవిధంగా ఎవరైనా సెంట్రింగ్ కాంట్రాక్టర్ల ప్రతినిధులు సైట్ల వద్దకు వచ్చి ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నం చేస్తే వారి మీద క్రిమినల్ కేసులు పెట్టడానికి కూడా అసోసియేషన్ సభ్యులు వెనుకాడరని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం బిల్డర్స్ ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య అయినా ట్రాన్స్ఫార్మర్ వ్యవహారం మీద కూడా అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వము ట్రాన్స్ఫార్మర్ వ్యవహారాల్లో తీసుకొచ్చిన మార్పుల వల్ల బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తు ఎరిగి, అదేవిధంగా ప్రస్తుతం ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు చేసిన మార్పుల వల్ల జరుగుతున్న ఇబ్బందులు గుర్తు ఎరిగి తక్షణము బిల్డర్లకు ట్రాన్స్ఫార్మర్స్,మీటర్లు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను తదనుగుణంగా కొనుగోలుదారుల నుంచి ఎదు రవుతున్న ఇబ్బందులను తక్ష ణం పరిష్కరించాలని, దాని కోసం భవిష్యత్తు ప్రణా ళికను సిద్ధం చేసుకుం దామని సభ్య లను కోరడం జరిగింది. అదేవి ధంగా ప్రస్తుతం ప్రభుత్వము ప్రతిపాదించిన మార్కెట్ విలువల పెంపు గూర్చి మాట్లాడుతూ... ల్యాండ్స్ రేట్లు పెంచడంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఉండదు కానీ అపార్ట్మెంట్ల ఎస్. ఎఫ్. టి. రేట్లు విషయం లో ప్రభుత్వం పునరాలోచించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా ఎస్ ఎఫ్ టి రేట్లు పెరగడం వలన కొనుగోలుదారుడు మీద అధిక భారం స్టాంప్ డ్యూటీ అదే విధంగా జిఎస్టి రూపంలో పడుతుందని అందువల్ల కొనుగోలుదారునికి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా లోగడ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయాంలో చేసిన విధంగా ఎఫర్టబుల్ హౌసింగ్ స్కీమ్ కింద స్టాంప్ డ్యూటీ లో తగ్గుదల చేయాలని అదేవిధంగా మహిళల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసినచో మరియొక 1% తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రం ఇవ్వాలని ప్రతిపాదించారు. చిన్న బిల్డర్స్ యొక్క మనుగడ కోసం ప్రభుత్వం తక్షణం కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం కొన్ని ప్రాంతాలలో 22 ఏ జాబితాలో చేర్చిన భూములను మరొక్కసారి సరిచూసి, లోగడ జిహెచ్ఎంసి గాని హెచ్ఎండిఏలు ద్వారా కానీ వేసిన లేఔట్లలో ఫ్లాట్స్, అదేవిధంగా బిల్డింగ్ పర్మిషన్లు తీసుకుని కన్స్ట్రక్షన్ చేసి ఆక్యుపెన్సి సర్టిఫికెట్లు పొందిన బిల్డింగుల ను కూడా సర్వే నెంబర్ల ఆధారంగా 22 ఏ జాబితాలో చేర్చడం జరిగింది.ఈ విధంగా జరిగిన పొరపాట్లను గుర్తించి సవరణ చేయవలసిందిగా ప్రభుత్వానికి విన్నవించారు.ఈ కార్యక్రమములో ప్రగతి నగర్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వి.శ్రీనివాస్, బి.రాజా రెడ్డి,నారాయణరెడ్డి,గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మిరియాల రాఘవరావు,కే.రాజారెడ్డి,పి.బి.ఎస్.విశ్వనాథ్, సమ్మెట ప్రసాద్, శశిధర్ రెడ్డి,స్వప్న శ్రీనివాస్, ఉప్పల్ అసోసియేషన్ ప్రతినిధులు ఆకుల సత్యనారాయణ,ఎస్ రమేష్,జక్కా వెంకటరెడ్డి,సిహెచ్.మురళి,పద్మాకర్ రెడ్డి ఈస్ట్ జోన్ బిల్డర్స్ ప్రతినిధులు టి. నరసింహారావు, కూకట్పల్లి జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కే.చక్రపాణి,బి.గోపాల్,యోగేంద్ర సింగ్ అదేవిధంగా గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ టీ. విద్యాసాగర్,మధు రమేష్ బాబు మోహన్ రావు, సురేష్ పాల్గొన్నారు.చిన్న బిల్డర్స్ యొక్క మనుగడ కోసం ఒక జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకుని ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలు అందజేయాలని, ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్ని సమకూరుస్తున్న నిర్మాణ రంగాన్ని కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, తదనగుణంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ప్రతినిధులు చెప్పారు. ప్రభుత్వం చిన్న బిల్డర్లు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను తక్షణం పరిచర్యంచవలసిందిగా కోరుకుంటూ లేనియెడల నిర్మాణాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ వారి యొక్క నిరసన తెలియజేయడానికి కూడా కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేశారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోమిడి వెంకట్ రెడ్డి

**ప్రజా భవన్‌లో ఘనంగా కొనసాగిన జన్మదిన వేడుకలు**

**శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపిన నాయకులు**



**మొయినాబాద్ : జూన్ 4 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం)లో తెలంగాణ శాసనసభాపతి, స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సమన్వయ కమిటీ సభ్యులు కోమిడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు పాల్గొని స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రయ్య, కార్వాన్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎక్ లవయ్య, సంగం రాష్ట్ర అధ్యక్షులు కుర్మల కృష్ణ, క్లూటుడే న్యూస్ ఛానల్ ఎడిటర్ ఠాకూర్ సూరజ్ సింగ్, మొయినాబాద్ నాయకులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు. వారు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ప్రజాసేవలో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగగా, పలువురు కార్యకర్తలు, అభిమానులు కూడా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కవాడిపల్లి గ్రామంలో ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 04(ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని కవాడిపల్లి గ్రామంలో గురువారం పలు అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామ సర్పంచ్ కొలను ప్రసన్న రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఓ శ్రీలత, ఎంపీడీవో శ్రీవాణి ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వర్షపు నీటి సంరక్షణ ఇంకుడు గుంతలు ఏర్పాటు ద్వారా భూగర్భ జలాల పెంపు గురించి చర్చించారు. తడి చెత్త పొడి చెత్త లను వేర్వేరుగా సేకరించి ఘన వ్యర్థాల నిర్వహణ ను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. వర్షాకాలంలో తాగునీటి పరిశుభ్రతను కాపాడుకోవడం నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఎస్ ఐ ఆర్( సర్) కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించే ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సక్రమంగా నమోదు చేసుకుని వినియోగించుకోవాలని సూచించారు. రైతుల కోసం ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రాముఖ్యతను వివరించడంతోపాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేందుకు అందరూ నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో మొక్కల పెంపకం వాటి సంరక్షణ పచ్చదనాన్ని పెంపొందించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో తెలియజేశారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై అధికారులు ప్రజలు కలిసి చర్చించి విలువైన సూచనలు అందించారు. జిల్లా స్థాయిలో ఆదర్శవంతంగా నిలిచే విధంగా ఈ ప్రత్యేక గ్రామసభ అత్యంత విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్ ప్రసన్న లక్ష్మీ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి గ్రామసభల విజయానికి మూలం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రసాల రాము యాదవ్, వార్డు సభ్యులు, గ్రామ సెక్రెటరీ, జిపిఓ, పలు శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## పరిశుభ్ర గ్రామాలే లక్ష్యం..!

- స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలం
- ప్రత్యేక అధికారి ఎమ్మార్వో కృష్ణయ్య
- స్వచ్ఛ గ్రామీణ్ 2.0 గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం



**చేవెళ్ల, జూన్ 4(ప్రజా జ్యోతి):** స్వచ్ఛతే ఆరోగ్యకర జీవనానికి మూలమని, ప్రతి కుటుంబం చెత్తను తడి--పొడి వ్యర్థాలుగా వర్గీకరించి అందజేయాలని ప్రత్యేక అధికారి (ఎంఆర్వో) కృష్ణయ్య సూచించారు. స్వచ్ఛ గ్రామీణ్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యూఎం)పై గురువారం అంతారం గ్రామంలో గ్రామ సర్పంచ్ రామస్వామి, ఉప సర్పంచ్ వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఇంటింటి చెత్త సేకరణ, తడి--పొడి వ్యర్థాల వేరు చేయడం, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, డంపింగ్ యార్డుల నిర్వహణ, కంపోస్టింగ్ యూనిట్ల ఏర్పాటు, ప్రజా ప్రదేశాల్లో చెత్త వేయకుండా తీసుకోవాల్సిన చర్యలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ప్రతి గ్రామంలో శాస్త్రీయ పద్ధతిలో ఘన వ్యర్థాల నిర్వహణ చేపట్టాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామసభలో నిర్ణయించారు. గ్రామ ప్రజలు పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములై స్వచ్ఛ గ్రామ నిర్మాణానికి సహకరించాలని ప్రజాప్రతినిధులు కోరారు. అనంతరం గ్రామాన్ని లిచెత్త రహిత -- స్వచ్ఛ గ్రామం'లిగా తీర్చిదిద్దేందుకు గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేగురి రామకృష్ణ గౌడ్

**మున్సిపాలిటీ అభివృద్ధి అంశాలపై స్పీకర్‌తో చర్చించిన పెద్దమం గళారం మాజీ సర్పంచ్**



**మొయినాబాద్ :జూన్ 4 (ప్రజా జ్యోతి)** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదినం సందర్భంగా మొయినాబాద్ మండలం పెద్దమంగళారం మాజీ సర్పంచ్ చేగురి రామకృష్ణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు.స్పీకర్ నివాసంలో జరిగిన ఈ భేటీలో రామకృష్ణ గౌడ్ పుష్పగుచ్ఛం అందజేసి, పచ్చని మొక్కను బహూకరించి సన్మానించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజాసేవలో చూపుతున్న నిబద్ధత, ప్రజా సమస్యల పరిష్కా రానికి చేస్తున్న కృషిని ప్రశంసిం చారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అనంతరం మొయి నాబాద్ మండలంలోని అభివృద్ధి పనులు, గ్రామాల్లో నెలకొన్న కొన్ని పెండింగ్ సమస్యలపై స్పీకర్‌తో చర్చించినట్లు రామకృష్ణ గౌడ్ తెలిపారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పీకర్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అల్వాల్ అభివృద్ధే లక్ష్యంగా ఎంఎంసీ

# కమిషనర్‌తో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమావేశం

**ఫైర్ స్టేషన్ నిర్మాణం, పార్కుల అభివృద్ధి, చెరువుల సంరక్షణ, మౌలిక వసతుల కల్పనపై వినతిపత్రాల సమర్పణ**






**అల్వాల్, జూన్ 4 (ప్రజా జ్యోతి)** మల్కాజ్‌గిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ శ్రీ వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వినతిపత్రాలను అందజేశారు. నియోజకవర్గ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, భద్రతా చర్యల బలోపేతం, పార్కులు మరియు చెరువుల అభివృద్ధి వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ ఫైర్ స్టేషన్ నిర్మాణ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. అల్వాల్ గ్రామ కంఠం పరిధిలోని 11 గుంటల భూమిని ఫైర్ స్టేషన్ నిర్మాణం కోసం కేటాయించే విషయమై ఎమ్మార్వో కార్యాలయం నుంచి డిప్యూటీ కమిషనర్‌కు పంపిన లేఖలు, అలాగే జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ ఆమోదించిన తీర్మాన పత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు. ఫైర్ స్టేషన్ నిర్మాణంపై నెలకొన్న అపోహలను తొలగించి, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అత్యంత అవసరమైన ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా చాణిక్యపురి పార్క్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడం, నియోజకవర్గంలోని ఇతర పార్కులను సుందరీకరించి ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం, బండ చెరువును అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక వినతిపత్రాలను సమర్పించారు. చెరువులపై కొనసాగుతున్న కోర్టు కేసులను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనులకు మార్గం సుగమం చేయాలని కోరారు. వివిధ కాలనీల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన బాక్స్ డ్రైన్ల నిర్మాణం, సీసీ రోడ్ల అభివృద్ధి, మురుగునీటి సమస్యల పరిష్కారం వంటి మౌలిక వసతుల అంశాలను కూడా ఎమ్మెల్యే కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్కే హెచ్ కాలనీలోని పార్కు స్థలాన్ని పరిరక్షించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎంఎంసీ కమిషనర్ శ్రీ వినయ్ కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎంసీ చీఫ్ ఇంజనీర్ అశోక్ రెడ్డి, ఇంజనీరింగ్ ప్రాజెక్టుల అధికారులు, మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు రాము యాదవ్, ప్రభాకర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, సంతోష్ గుప్తా, మల్లేష్ యాదవ్, హనుమాన్ చారి, ఉషాశ్రీ తదితరులు

# బోయిన చెరువు వద్ద ధ్వంసమైన సీసీ కెమెరాలు..

**గంజాయి ముఠాల ఆగడాలపై స్థానికుల ఆందోళన**



**బోయిన్‌పల్లి, జూన్ 04.(ప్రజా జ్యోతి):** దఅల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయిన చెరువు వద్ద ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కొందరు యువకులు ధ్వంసం చేసిన ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల కొంతమంది యువకులు అక్కడ గంజాయి సేవిస్తూ, తమ కార్యకలాపాలు బయటపడకుండా ఉండేందుకు సీసీ కెమెరాలను విరగ్గొట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. బోయిన చెరువు పరిసర ప్రాంతం సాయంత్రం వేళల్లో కుటుంబాలు, యువత, వాకింగ్‌కు వచ్చే ప్రజలతో సందడిగా ఉంటుంది. అయితే ఇటీవల కొందరు యువకులు అక్కడ గంజాయి, మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. వారి ఆగడాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, ప్రజల్లో భయాందోళనలు నెలకొంటున్నాయని పేర్కొంటున్నారు. స్థానికుల కథనం ప్రకారం, రాత్రి వేళల్లో మద్యం మత్తులో తిరిగే కొందరు యువకులు సమీప బస్తీల్లోకి వెళ్లి స్థానికులను బెదిరించడం, కత్తులు చూపించి దాడులకు యత్నించడం, డబ్బులు డిమాండ్ చేయడం వంటి ఘటనలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా రాత్రి 10 గంటల తర్వాత బస్తీ వాసులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేసిన ఘటనపై పోలీసులు వెంటనే స్పందించాలని, కెమెరాల్లో నమోదైన గత దృశ్యాలను పరిశీలించి బాధ్యులైన యువకులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే బోయిన చెరువు పరిసర ప్రాంతంలో రాత్రి వేళల్లో పోలీసు పహారా పెంచి, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టాలని కోరుతున్నారు. ఈ ఘటనపై అల్వాల్ పోలీసులు దృష్టి సారించి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బస్తీ వాసులు, స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నర్కుడ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తాం

**----నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్‌లి**

**నర్కుడలో 60 లక్షల నిధులతో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ నుంచి పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ శేఖర్ యాదవ్**





**రాజేంద్రనగర్, జూన్ 04 (ప్రజా జ్యోతి)** నర్కుడ గ్రామం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామపంచాయతీ పరిధిలో 60 లక్షల నిధులతో నూతన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ పనులను ప్రారంభించారు. దఈ సందర్భంగా మాట్లాడుతూ నర్కుడ గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ప్రతిభివృద్ధి కార్యక్రమంలో ముందుండి పనిచేస్తామన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సారథ్యంలో ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను గ్రామంలో ఉన్న ప్రతి అర్హులకు అందించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో అనేక మందికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరయ్యాయని, ఇప్పటివరకు 6 మందికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. పూర్తయిన ఇండ్లను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సారథ్యంలో ప్రారంభించుకోవడం కూడా జరిగిందన్నారు. గ్రామంలో ఇంకా మిగిలి ఉన్న లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్ ముదిరాజ్, వార్డు సభ్యులు వెంకటయ్య, చౌటరాజు, జంగమ్మ, విష్ణు, లతా కుమార్ గౌడ్, నాగరాజు, వినోద్, సంధ్య నవీన్, నీరజ లక్ష్మణ్, అఖిల గణేష్, నాయకులు శేఖర్, అశోక్, శ్రీనివాస్, కుమార్ గౌడ్, శివాజీ, మలేష్ యాదవ్, రక్షిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్‌లో ఎస్‌టీఎఫ్ డీ టీమ్ దాడి.. గంజాయి, కెన్నాబిస్ టాబ్లెట్లు స్వాధీనం

**నిందితుడి అరెస్ట్....రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ స్వాధీనం**

**విశాఖపట్నానికి చెందిన వ్యక్తిపై కూడా కేసు నమోదు**

**కూకట్ పల్లి, జూన్ 04 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నిజాంపేట్ పరిధిలోని జయ భారతి నగర్ కాలనీలో ఎస్‌టీఎఫ్ డీ టీమ్ నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో గంజాయి, కెన్నాబిస్ టాబ్లెట్లు పట్టుబడ్డాయి. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కొనసాగుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా విజేత సూపర్ మార్కెట్ సమీప ప్రాంతంలో చేపట్టిన తనిఖీల్లో ఈ కేసును పోలీసులు వెలికితీశారు. పోలీసుల సమాచారం మేరకు, గురు సుమంత్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అతని వద్ద నుంచి 200 గ్రాముల గంజాయితో పాటు 8 కెన్నాబిస్ టాబ్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నిందితుడు ఉపయోగిస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిల్ను కూడా అధికారులు సీజ్ చేశారు. దర్యాప్తులో భాగంగా విశాఖపట్నం ప్రాంతానికి చెందిన సాయి కృష్ణంరాజు అనే వ్యక్తి గురు సుమంత్‌కు గంజాయి, కెన్నాబిస్ టాబ్లెట్లను సరఫరా చేస్తున్నట్లు సమాచారం లభించిందని ఎస్‌టీఎఫ్ సీఐ నాగరాజు వెల్లడించారు. ఈ మేరకు అతనిపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, కెన్నాబిస్ టాబ్లెట్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌తో పాటు నిందితుడ ిని తదుపరి విచారణ నిమిత్తం కూకట్‌పల్లి ఎక్సైజ్



పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించినట్లు సీఐ నాగరాజు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## నాచారం డివిజన్ లో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి.



**ఉప్పల్, జూన్ 4, ప్రజా జ్యోతి :** నాచారం డివిజన్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కొత్త పైపులైన్లు ఏర్పాటు చేయాల్సిందిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ జలమండలి ఇ డి పంకజ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇప్పటికే నాచారం డివిజన్లోని చాలావరకు డ్రైనేజీ సమస్య లను పరిష్కరించామని మిగిలిన కొన్ని పనులకు నిధులు మంజూరు చేసినట్లయితే డివిజన్లో డ్రైనేజీ సమస్యలు పూర్తిగా తీరుతాయని తెలియజేశారు. అలాగే కొన్ని మంజూరైన రోడ్లు డ్రైనేజీ ఏర్పాటు కాకపోవడం వల్ల ఆగిపోయాయని ఈ డి దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్కా లాంబపై కేసులు వెంటనే ఎత్తివేయాలి: జ్యోతి భీమ్ భరత్

**మహిళా రిజర్వేషన్ ఉద్యమాన్ని అణచివేయడం సరికాదు: మహిళా కాంగ్రెస్**

**కేసులు ఉపసంహరించకపోతే దేశవ్యాప్త ఆందోళనలు: మహిళా కాంగ్రెస్ హెచ్చరిక**






**మొయినాబాద్ :జూన్ 4 (ప్రజా జ్యోతి)** జాతీయ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అల్కా లాంబపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకుని, ఆమెను బేషరతుగా విడుదల చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ, గత పార్లమెంట్ సమావేశాల సమయంలో జంతర్ మంతర్ వద్ద మహిళా రిజర్వేషన్ కోసం నిర్వహించిన ఉద్యమంలో అల్కా లాంబ చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. మహిళా రిజర్వేషన్ అంశంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించినందుకే ఆమెపై కక్షపూరితంగా కేసులు నమోదు చేశారని ఆరోపించారు. మహిళల హక్కుల కోసం పోరాడుతున్న నాయకులపై అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని జ్యోతి భీమ్ భరత్ పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ ఉద్యమాన్ని అణచివేయాలనే ఉద్దేశంతో ఇలాంటి చర్యలు చేపట్టడం దురదృష్టకరమన్నారు. అల్కా లాంబకు మద్దతుగా తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల మహిళా ప్రతినిధులు కాంగ్రెస్ కార్యాలయానికి చేరుకుని సంఘీభావం ప్రకటించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కేసులను ఉపసంహరించుకోకపోతే తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా మహిళా సాధికారత కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మహిళలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించడమే లక్ష్యంగా పోరాటం కొనసాగుతుందని,

## ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు జంపన ప్రతాప్ శుభాకాంక్షలు



**బోయిన్ పల్లి, జూన్ 04.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికై రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కంటోన్మెంట్ కాంగ్రెస్ నేత, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ గురువారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోయిన్‌పల్లిలోని జంపన ప్రతాప్ నివాసాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు జంపన కుటుంబ సభ్యులు, జంపన యువసేన ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జంపన దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎమ్మెల్యే శ్రీగణేష్ చేస్తున్న కృషిని జంపన ప్రతాప్ ప్రశంసించారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో జంపన ప్రతాప్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జంపన కుటుంబ సభ్యులు, జంపన యువసేన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతోనే ప్రగతి.. వార్డుల అభివృద్ధే ధ్యేయం






**- మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి**
**- 99 రోజుల కార్యాచరణకు ఘన శ్రీకారం**
**- చేవెళ్ల వార్డు సభలకు విశేష స్పందన**

**చేవెళ్ల, జూన్ 4(ప్రజా జ్యోతి):**ద ప్రజల భాగస్వామ్యంతోనే వార్డుల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 3 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సభలకు ప్రత్యేక అధికారి పద్మావతి (ఎస్సీ కార్పొరేషన్ ఈడీ), రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కాసుల రాములు గౌడ్, కౌన్సిలర్లు దూత మల్లేష్, డప్పు సువర్ణ చందు, కరికే మీనాక్షి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ, వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీటి సరఫరా, జల సంరక్షణ, వనమహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ--2026, రైతు రిజిస్ట్రీ, ఎల్‌నినో ప్రభావం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డుల్లో నెలకొన్న డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, సీసీ రోడ్ల సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు నేరుగా ప్రజల నుంచి తెలుసుకొని పరిష్కార మార్గాలపై చర్చించారు. ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాల వారీగా బీఎల్‌ఓల పేర్లు, ఫోన్ నంబర్లతో కూడిన ఫ్లెక్సీలను ప్రదర్శించారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ వార్డుల్లోని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కాసుల రాములు గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల సూచనలు, అవసరాల ఆధారంగానే అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రతి పౌరుడు ఈ 99 రోజుల కార్యాచరణలో భాగస్వామి కావాలని, వార్డుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జీపీవో, ఏఈఓ ప్రతిభ, డాక్టర్ అనూష, మున్సిపల్ సిబ్బంది, వార్డు అధికారులు, మెప్మా మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ కోసం కష్టపడి పనిచేయండి.. రానున్నది టీఆర్ఎస్ ప్రభుత్వమే: కల్వకుంట్ల కవిత

**మొయినాబాద్ నుండి టీఆర్ఎస్ పార్టీ లోకి 20 మంది కార్యకర్తలు చేరిక**

**ఉచిత విద్య, వైద్యం, సామాజిక న్యాయ లక్ష్యాలతో ఆకర్షితులై చేరికలు**

**మొయినాబాద్, జూన్ 4 (ప్రజా జ్యోతి)** టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, రానున్న రోజుల్లో తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని టీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. గురువారం మొయినాబాద్ మండల మున్సిపాలిటీ పరిధిలోని ఎన్కేపల్లి, సజ్జన్‌పల్లి గ్రామాలకు చెందిన సుమారు 20 మంది కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీల కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్, చేవెళ్ల నియోజకవర్గ నాయకులు బేగరి రాజు, మున్సిపాలిటీ ఇన్‌చార్జి ఎండీ అన్వార్ ఖాన్, మండల ఇన్‌చార్జి మేకగూడెం భిక్షపతి సమక్షంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పార్టీ ముందుకు సాగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రజల మద్దతుతో టీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన ప్రకటించిన ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, వ్యవసాయ అభివృద్ధి, సామాజిక న్యాయం వంటి లక్ష్యాలతో ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మహ్మద్ నూర్ భాయ్, కావలి శ్రీను ముదిరాజ్, బక్క సురేందర్ రెడ్డి, ఎండీ యూనిస్, బక్క రవీందర్ రెడ్డి, గాండ్ల సంతోష్ కుమార్, సంఘవి నాగేష్, రాజిరెడ్డి, అమరేందర్ యాదవ్, గోపాల్, కత్తుల నరేందర్, పట్లోళ్ల శ్యామ్‌రావు, వడ్డే రాజు, చాంద్ పాషా, పవన్, శ్రీకాంత్, శివ, అభిలేష్ తదితరులు పాల్గొన్నారు.



# పి పి ఎస్ మోటార్స్ ఘనంగా ఆవిష్కరించిన




**ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య**

**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ లో పి పి ఎస్ - ఎంజి షోరూమ్ ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య చేతుల మీదుగా జేఎస్డబ్ల్యూ ఎం జి మోటార్ ఇండియా కొత్త ఫుల్‌సైజ్ ఎస్ యు వి ఎం జిమేజెస్టర్"ను ఆవిష్కరించారు. 4ఇ2 ఆటోమేటిక్ టాప్ ట్రిమ్ ధర రూ.40.99 లక్షలు కాగా, 4 డబ్ల్యూ డి వేరియంట్ ధర రూ.44.99 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ప్రకటించారు. ట్విన్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో 215.5 పిఎస్ శక్తి, 478.5 ఎన్.ఎం టార్క్‌ను అందించే ఈ ఎస్ యు విలో 8-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, 10 ఆఫ్-రోడ్ మోడ్‌లు, ట్రిపుల్ డిఫరెన్షియల్ లాక్స్, 219 మి.మీ గ్రౌండ్ క్లియరెన్స్, 810 మి.మీ వాటర్ వేడింగ్ సామర్థ్యం వంటి ఫీచర్లు ఉన్నాయి. లెవల్-2 ఏ డి ఎస్ 360ళీ హెచ్ డి కెమెరా, వెంటిలేటెడ్ మరియు మసాజ్ సీట్లు, 3-జోన్ క్లైమేట్ కంట్రోల్, 12 జె బి ఎల్ స్పీకర్ సౌండ్ సిస్టమ్, డ్యూయల్ వైర్‌లెస్ ఛార్జర్లు వంటి ప్రీమియం ఫీచర్లతో ఎం జి మేజెస్టర్ వినియోగదారులను ఆకట్టుకోనుంది. మూడు సంవత్సరాల అపరిమిత కిలోమీటర్ల వారంటీతో పాటు 70 శాతం వరకు బైబ్యాక్ హామీ కూడా కంపెనీ ప్రకటించింది.

# ఫతేనగర్ డివిజన్ లో పేరుకుపోయిన చెత్తపై అధికారులు, మాజీ కార్పొరేటర్ ఆకస్మిక తనిఖీ




**రాంకీపై చర్యలకు డీసీ హామీ**

**బాలానగర్, జూన్ 04 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బోయిన్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఫతే నగర్ డివిజన్‌లో పేరుకుపోయిన చెత్త పాయింట్లను డీసీ డాక్యు నాయక్, స్థానిక మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గురువారం సంయుక్తంగా పర్యటించారు. ఫతేనగర్ డివిజన్‌లోని పలు ఫ్లైఓవర్ కింద ఇందిరా గాంధీపురం, ఎల్బీఎస్ నగర్, గౌతమ్ నగర్ పిట్టల బస్తి శోభన కాలనీలో ప్రాంతాల్లో చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడంతో ఎక్కడికక్కడ చెత్త కుప్పలుగా పేరుకుపోయిన విషయాన్ని సతీష్ గౌడ్ జోనల్ కమిషనర్ దృష్టికి, డిసి డాక్యునాయక్ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో గురువారం ఉదయం అధికారులు ఆయా ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సమస్య తీవ్రతను గుర్తించిన డీసీ డాక్యు నాయక్ తక్షణమే స్పందించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యానికి విఘాతం కలిగించేలా చెత్త పేరుకుపోవడం సరికాదు. రాంకీ సంస్థ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. వెంటనే రాంకీ వారిపై చర్యలు తీసుకుని, చెత్తను యుద్ధప్రాతిపదికన తొలగించేలా ఆదేశాలు జారీ చేస్తాం" అని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ రాజకీయంలో ఉన్న లేకున్న ప్రజాసేవలో ముందుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వార్డు ప్రజలకు తెలిపారు. వార్డులో ఎవరికైనా ఏ చిన్న అవసరం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా నిస్సంకోచంగా సంప్రదించాలని, త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పింఛన్లు, రేషన్ కార్డులు లాంటి ఏ సమస్య అయినా సరే, నేను సంబంధిత ప్రభుత్వ అధికారులతో నేరుగా సమన్వయం చేసుకుని, మీ సమస్యను త్వరితగతిన పరిష్కరించడానికి పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. ప్రజల నమ్మకమే నా బలం. ప్రజాసేవే నా మొదటి కర్తవ్యం. మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బల్దియా సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి నూతన సీపీ సుమతికి ఎమ్మెల్యే శ్రీగణేష్ శుభాకాంక్షలు

**మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్ పల్లి, జూన్ 04.(ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సుమతిని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం కమి షనరేట్ కార్యాల యంలో మర్యాద పూ ర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా నియోజకవర్గంలోని శాంతిభద్రతల పరిస్థితులు, డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం మరియు సరఫరాను అరికట్టేందుకు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలపై ఎమ్మెల్యే సీపీతో చర్చించారు.యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాల వ్యాప్తిని పూర్తిగా నిర్మూలించేందుకు ఉక్కుపాదం మోపాలని, నేరాల నియంత్రణకు మరింత పటిష్ట చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ కోరారు.ప్రజల భద్రత, శాంతియుత వాతావరణ పరిరక్షణలో పోలీస్ శాఖకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.సీపీ సుమతి కూడా ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భం



**బోయిన్ పల్లి, జూన్ 04.(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డా. సింధూజ, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యామ్ సుందర్ బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ను మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఎమ్మె ల్యే శ్రీగణేష్ వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై ఎమ్మెల్యే వెంటనే స్పందించారు.సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

# విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయులే నిజమైన హీరోలు: సునీల్ కుమార్

**విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం**




**బోయిన్ పల్లి,జూన్04. (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధిం చడానికే పరిమితం కాకుండా, విద్యార్థుల జీవితాలకు మార్గద ర్శకులుగా, స్ఫూర్తి దాత లుగా, విలువలను పెంపొందించే గురువు లుగా నిలవాలని సీబీఎస్ఈ తెలంగాణ రీజినల్ ఆఫీసర్ సునీల్ కుమార్ పేర్కొ న్నారు.ఇటీవల తెలంగాణ సీబీఎస్ఈ రీజినల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన సునీల్ కుమార్ పలు పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, బోధనా విధానాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం బోయిన్‌పల్లిలోని సీతారాంపురం సెయింట్ పీటర్స్ పాఠశాలను సందర్శించి పాఠశాల వసతులు, తరగతి గదుల నిర్వహణ, విద్యార్థులకు అందిస్తున్న విద్యా ప్రమాణాలను పరిశీలించారు.అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే శక్తి ఉపాధ్యాయునికి మాత్రమే ఉంటుందని అన్నారు. పాఠశాల తరగతి గదుల్లో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించే బాధ్యత కూడా ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని, ప్రతి ఉపాధ్యాయుడు తన వృత్తిని సేవాభావంతో నిర్వర్తించి విద్యార్థుల జీవితాల్లో నిజమైన హీరోలుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్ఫోన్స్ రెడ్డి, డైరెక్టర్ అరుణ రెడ్డి, ప్రిన్సిపాల్ సువర్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కట్నం వేధింపులు భరించలేక యువతి ఆత్మహత్య



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** కట్నం వేధింపులు, కుటుంబ కలహాలతో మన స్తాపానికి గురైన 27 ఏళ్ల ఒట్టిపల్లి స్వాతి తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. 2021 లో బాలకృష్ణతో వివాహమైన స్వాతికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భర్త మద్యానికి, ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌లకు బానిసై కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తూ కట్నం కోసం వేధించేవాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ విషయమై దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండగా, బుధవారం కూడా వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. గురువారం ఉదయం ఇంట్లోని బెడ్‌రూమ్‌లో స్వాతి ఉరివేసుకుని మృతిచెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు ఈమేరకు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కరువు

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్యద మాజీ ఉప సర్పంచ్ జగన్ అధ్యక్షతన కూలీల సందర్శన ఉపాధిహమి కూలీలకు రోజు కూలి రూ. 800 ఇవ్వాలి సమస్యల్ని వ్యకాసం దృష్టికి తీసుకువచ్చిన కూలీలు కూలీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి యాచారం, జూన్ 04 !(ప్రజాజ్యోతి): ఉపాధి హామీ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు రూ. 800 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య డిమాండ్ చేశారు. గురువారం కొత్తపల్లిలో ఉపాధి హామీ కూలీలు నిర్వహిస్తున్న సమస్యలు తెలుసుకుని అనంతరం మాజీ ఉప సర్పంచ్ కె జగన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంజయ్య మాట్లాడారు. కూలీలు ఉదయం 6 గంటలకు పనికి వెళ్లిన ఫొటోల కోసం 9గంటల వరకు వేచి చూడాల్సి వస్తుందని సిగ్నల్ లేకపోవడంతో ఫోటోల కోసం ఆలస్యం కావడంతో ఎండలు భరిస్తూనే పని చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కూలీల పొట్ట గొట్టేలా 2 సార్లు ఫోటో దింపే విధానం రద్దు చేయాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం తెచ్చిన మార్పులతో పని ప్రదేశంలో కనీసం నీడా నీళ్లు లేవని పైపెచ్చు ప్రమాదం జరిగితే ప్రథమ చికిత్స సదుపాయాలు లేకపోగా




వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ పాకెట్లు కూడా పంపిణీ చేయడం లేదన్నారు. మరోవైపు మండలంలో 12 వేలకు పైగా గణనీయంగా కూలీలు ఉండగా 3వేల లోపు కూలీలు మాత్రమే పనిచేస్తున్నారని చెప్పారు. కూలీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని లేదంటే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# అధికారులతో సమీక్ష చెరువు అభివృద్ధి పనులకు త్వరలో శ్రీకారం





**ప్రజల ఇబ్బందుల పరిష్కారానికి త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని హామీ**

**అల్వాల్ , జూన్ 4 (ప్రజా జ్యోతి)**దఅల్వాల్ సర్కిల్ కొత్తచెరువు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి స్పందించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు జీహెచ్ఎంసీ డీఈ మహేష్, లేక్స్ విభాగం డిప్యూటీ ఇంజనీర్ ఉదయభాస్కర్, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు సంబంధిత అధికారులతో కలిసి కొత్తచెరువును సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు చుట్టూ ఉన్న ప్రాంతాల్లో వర్షాకాలంలో ఏర్పడే సమస్యలు, మురుగునీటి ప్రవాహం, చెత్త పేరుకుపోవడం, చెరువు పరిరక్షణకు సంబంధించిన అంశాలపై అధికారులు మరియు స్థానిక ప్రజలతో చర్చించారు. చెరువు పరిస్థితి కారణంగా సమీప కాలనీల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను శ్రద్ధగా విన్న తోట లక్ష్మీకాంత్ రెడ్డి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. చెరువు అభివృద్ధి, పరిసర ప్రాంతాల పరిశుభ్రత, నీటి నిల్వలు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు, కొత్తచెరువు ప్రాంతంలో ఉన్న సమస్యలను పూర్తిగా గుర్తించామని, అవసరమైన సాంకేతిక నివేదికలు సిద్ధం చేసి వీలైనంత త్వరగా అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలను దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తోట లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో మైనాంపల్లి హనుమంత్ రావు ఆదేశాల మీరుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. కొత్తచెరువు అభివృద్ధికి అవసరమైన పనులు వేగంగా జరిగేలా నిరంతరం పర్యవేక్షిస్తామని ఆయన వెల్లడించారు. స్థానిక ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా త్వరితగతిన పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని కాలనీవాసులు వ్యక్తం చేశారు. కొత్తచెరువు అభివృద్ధి పనులు ప్రారంభమైతే పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న వేలాది మందికి ఉపశమనం కలుగుతుందని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేబుల్ శేఖర్, ఎన్. అశోక్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఎం. శివ, టీవీ భాస్కర్, జి. కృష్ణగౌడ్, కే. వెంకట్రావు, లక్ష్మణరావు, సందీప్ రెడ్డి, ఎంకే నరేష్, లడ్డు రెడ్డి, నాగేశ్వరరావు, రాజన్, కాంగ్రెస్ మహిళా నాయకురాళు భబిత, లక్ష్మి, లావణ్య ,జ్యోతి యాదవ్ తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాకాలానికి ముందే ప్రజా సమస్యలపై కౌకూర్‌లో విస్తృత పరిశీలన

**అల్వాల్, జూన్ 4 (ప్రజా జ్యోతి )**రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర డైనమిక్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ యాప్రాల్ డివిజన్-189 పరిధిలోని కౌకూర్ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి పలు ప్రజా సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా మహదేవ్‌పూర్ ప్రాంతంలో భూగర్భ మురుగునీటి పైప్‌లైన్ మళ్లింపు పనులు, ఇందిరా కాలనీ ఎస్సీ బస్తీలో నెలకొన్న మురుగునీటి పొంగిపొర్లే సమస్యలు, తాగునీటి సరఫరాలో ఉన్న లోపాలు, హరిజన బస్తీలో మురుగునీటి పైప్‌లైన్లలో పేరుకుపోయిన సిల్ట్, తక్కువ నీటి ఒత్తిడి సమస్య, వర్షపు నీటి కాలువల నిర్వహణ, దెబ్బతిన్న డ్రైనేజీ పాయింట్లు, బోర్‌వెల్ మరమ్మతుల అవసరం, పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ మరియు పౌర మౌలిక వసతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక ప్రజల నుంచి సమస్యలను తెలుసుకున్న తుడిమెల్ల మల్లికార్జున్, వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందుగానే అన్ని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. ముఖ్యంగా మురుగునీటి పారుదల వ్యవస్థలు, వర్షపు నీటి కాలువలు, తాగునీటి సరఫరా, బోర్‌వెల్ మరమ్మతులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ పరిశీలనలో పాల్గొన్న హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ యాప్రాల్ సెక్షన్ మేనేజర్



మల్లికార్జున్ సమస్యలను సానుకూలంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మరమ్మతులు, అభివృద్ధి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని సూచించారు. తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, మైనంపల్లి హనుమంతరావు మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి కాలనీ, ప్రతి బస్తీలో ప్రజల సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజలకు ఉపశమనం కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివరాజ్, రాజ్‌కుమార్ పాల్గొనగా, స్థానిక



నివాసితులు విజయ్‌కుమార్, అంజిరెడ్డి, రమేష్, మహేష్, సందీప్, రాజ్‌కుమార్ తదితరులు తమ ప్రాంతాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ యాప్రాల్ సెక్షన్ మేనేజర్ మల్లికార్జున్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, లైన్‌మెన్ కుమార్, లక్ష్మణ్, జగదీష్, మురుగునీటి విభాగ సిబ్బంది శివానంద్, రవీందర్ తదితరులు పరిశీలనలో పాల్గొన్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు త్వరితగతిన చేపట్టి, బోర్‌వెల్ మరమ్మతులు, వర్షపు నీటి కాలువల అభివృద్ధి, మౌలిక వసతుల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంపై కాంగ్రెస్ నాయకత్వం నిరంతరం కృషి చేస్తోందని, కౌకూర్ ప్రాంత అభివృద్ధికి అవసరమైన ప్రతి చర్యకు సహకారం అందిస్తామని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## కురుమిద్దలో రసాభాసగా మారిన గ్రామసభ

**గ్రామసభను అడ్డుకున్న ఫార్మా బాధిత రైతులు ఫార్మా సమస్యలపై అధికారులను నిలదీసిన రైతులు**

**యాచారం, జూన్ 04 (ప్రజాజ్యోతి):** ఫార్మా బాధిత గ్రామం కురుమిద్దలో గ్రామసభలో ఫార్మా రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. గ్రామసభల మొదటి రోజే ఫార్మా బాధిత గ్రామంలో అధికారులను అడ్డగించి గ్రామసభను గ్రామానికి చెందిన రైతులు బహిష్కరిస్తున్నామని చెప్పారు. ఫార్మాసిటీ సమస్యలపై ఫార్మ బాధిత రైతులు అధికారులను నిలదీశారు. ఫార్మా పనుల పేరుతో కనీసం రైతులకు ముందస్తు సమాచారం లేకుండా పనుల పేరుతో రైతులకు అవరోధం కలిగిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పొలాల్లో విద్యుత్ సరఫరాను తొలగించి మూగజీవాలైన పశువులు దాహం తీర్చుకోనివ్వడం లేదని పశువుల పాకలని ధ్వంసం చేస్తున్నారని ఇది అధికారుల అమానవీయ చర్యలకు పరాకాష్ట అన్నారు. మరోవైపు తమ భూములకు పూర్తి పరిహారం ఇవ్వకుండానే భూములను చదును చేస్తున్నారని ఇది ముమ్మాటికి చట్ట ఉల్లంఘనే మండిపడ్డారు. రైతుల భూములను నిషేధిత జాబితాలో ఉంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన




వెలిబుచ్చారు. సమాచారం ఇవ్వకుండా దొంగ చాటున పనులు చేపడుతున్నారని అన్నారు. వీటన్నిటి నేపథ్యంలోనే గ్రామసభను బహిష్కరిస్తున్నామని రైతులు పేర్కొన్నారు.

## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతాం

----అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కంటం శిరీష కృష్ణా రెడ్డి

అన్ని వార్డుల అభివృద్ధికి సమగ్ర ప్రాధాన్యం




**శామీర్ పేట్, జూన్ 04,(ప్రజాజ్యోతి)** అలియాబాద్ మున్సిపాలిటీనీ ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుతామని, అన్ని వార్డుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కంఠశీ శిరీష కృష్ణారెడ్డి అన్నారు. గురువారం లాల్ గడి మలక్ పేట్, మజీద్ పూర్ లలో 99రోజుల ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలే పరిష్కారం దిశగా నెరవేరస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, ఆర్టియే మెంబెర్ భీమిడి జైపాల్ రెడ్డి , నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భవనంపై నుండి పడి కార్మికుడు మృతి

**మేడ్చల్, జూన్ 4 (ప్రజాజ్యోతి):** నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి సెంట్రింగ్ కార్మికుడు మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్త్రబతీబఝీతుఎ చోటుచేసుకుంది. మేడ్చల్ పట్టణంలోని నవోదయ లేవుటులో నిర్మాణం జరుగుతున్న ఓ నాలుగు అంతస్తుల్లన్న భవనంలోని మూడోవ అంతస్తులో కార్మికుడు దేవర రవి(27) పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు జారీ కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అక్కడే పనిచేస్తున్న మరికొందరి కార్మికుల సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఒరిస్సా రాష్ట్రం గజపతి జిల్లాకు చెందిన దేవర రవి(27) హైదరాబాద్ ప్రాంతంలో నివాసము ఉంటూ కూలి పనులు చేసుకుంటున్నాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేపట్టారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## శామీర్ పేట్ నూతన తహసీల్దార్ గా శ్రీనివాస్

**శామీర్ పేట్, జూన్ 04,(ప్రజాజ్యోతి)** శామీర్ పేట్ నూతన తహసీల్దార్ గా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎలాంటి అవినీతికి, అక్రమాలకు పాల్పడకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు విధులను బాధ్యతగా, పారదర్శకంగా నిర్వర్తిస్తానని నూతన తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. శామీర్ పేట్ తహసీల్దార్ గా పని చేసిన సుచరిత గత నెల మే 25 న నాలా కన్వర్షన్ చేయడానికి రైతుల నుంచి రూ. 30 లక్షల ను డిమాండ్ చేసి రూ. 2 లక్షల లంచం తీసుకుంటుండగా డ్రైవర్ తో పాటు తహసీల్దార్ సుచరిత ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అరెస్ట్ చేసి జైలుకు పంపగా సంచలనం అయిన విషయం విదితమే. అప్పటి నుంచి ఖాళీ అయిన శామీర్ పేట్ తహసీల్దార్ స్థానంలో గురువారం నూతన తహసీల్దార్ గా సి.హెచ్. శ్రీనివాస్ నియమితులై శామీర్ పేట్ రెవెన్యూ కార్యాలయం లో ఛార్జ్ తీసుకుని బాధ్యతలను చేపట్టారు. ఈయన తెలంగాణ రాష్ట్ర మైన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీజీఎండీసీ) లో జనరల్ మేనేజర్ గా పని చేస్తు మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బదిలీ పై శామీర్ పేట్ తహసీల్దార్ గా నియమితులయ్యారు. శామీర్ పేట్ మండలంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పని చేస్తానని కొత్తగా శామీర్ పేట్ తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ వివరించారు. కార్యాలయంలో రెవిన్యూ పనులను పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేస్తానని అయన వెల్లడించారు. అలాగే మండలంలోని ప్రభుత్వ భూములను అక్రమ కబ్జా కాకుండా పర్యవేక్షిస్తూ బాధ్యతగా కాపాడుతానని తహసీల్దార్ తెలిపారు.



## కొత్తూరులో వృద్ధురాలి పింఛన్ డబ్బులు లాక్కొన్న నిందితుడు అరెస్ట్

**కొత్తూర్ జూన్ 04 (ప్రజా జ్యోతి)** కొత్తూరులో వృద్ధురాలి వద్ద నుంచి పింఛన్ డబ్బులు లాక్కొని పారిపోయిన నిందితుడిని కొత్తూరు పోలీసులు అరెస్ట్ చేశారు. కొత్తూరు సీఐ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం.. అంబేద్కర్ కాలనీకి చెందిన జంగ గళ్ళ లక్ష్మమ్మ (70) జూన్ 3న పోస్ట్ ఆఫీస్‌లో రూ.2,000 పింఛన్ తీసుకుని ఇంటికి వెళ్తుండగా, ఎచీ= చికెన్ సెంటర్ సమీపంలో బైక్‌పై వచ్చిన వ్యక్తి పింఛన్ గురించి అడిగి నమ్మించి ఆమె చేతిలో ఉన్న నగదును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కొత్తూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గురువారం బస్టాండ్ సమీపంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతను గూడూరు గ్రామానికి చెందిన బ్యాగరి మహేష్‌గా గుర్తించారు.వృద్ధురాలి వద్ద నుంచి డబ్బులు లాక్కొన్నట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడిని అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.వృద్ధులను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తూరు సీఐ నర్సయ్య హెచ్చరించారు.



# ఎదిర గ్రామంలో హైమాస్ట్ లైట్స్ ప్రారంభోత్సవం





**ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు**

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో రెండు హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు**

**నందిగామ, జూన్ 04(ప్రజాజ్యోతి):** జిల్లెడ్ చౌదరిగూడ మండలంలోని ఎదిరా గ్రామంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమస్ట్ లైట్లని నిన్న బుధవారం రాత్రి గ్రామ సర్పంచ్,మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో ప్రారంభించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే తన లక్ష్యమని,ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. గ్రామా ల్లో హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు తాగునీరు తదితర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కోరిన వెంటనే తనవంతు సహాయంగా సొంత నిధులను వెచ్చించి హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేయించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎదిర గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి దామోదర్ రెడ్డి,ఏదిర గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్యప్రమోద్,జిల్లెడ్ చౌదరి గూడ మండల మాజీ అధ్యక్షులు కోనేరి నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు, ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ కన్న జంగయ్య, మల్కంపహడ్ గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్, గుంజల్ పహాడ్ సర్పంచ్ వెంకటయ్య, మహాదేవ్ పూర్ గ్రామ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ఉమేంత్యాల సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు హనుమంత్ రెడ్డి, శివకుమార్,నిల నర్సింలు ఏదిరా గ్రామ ఉప సర్పంచ్ భాస్కర్ , పెద్దఎల్కిచర్ల ఉపసర్పంచ్ గుడిసె బాలరాజ్,కాసులబాద్ గ్రామ ఉపసర్పంచ్ దిమ గణేష్, తుమ్మలపల్లి గ్రామ ఉపసర్పంచ్ పిట్ట చంద్రశేఖర్,ఏదిరా గ్రామ కమిటీ అధ్యక్షులు జోగు రాములు,చింతకుంట గ్రామ కమిటీ అధ్యక్షులు మాన్య నాయక్,జిల్లెడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు చించేటి ప్రకాష్,గుంజలపహాడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు లాలు,మాజీ మండల యువత అధ్యక్షులు మీదిగడ్డ నవీన్ పటేల్,దీ=ా నాయకులు ఏదిరా శ్రీనివాస్ రెడ్డి, బాసు నర్సింలు, సలీం,రామస్వామి,ఎదిరా నర్సింలు,జాకారం వెంకన్న, యాదయ్య, దశరథం,బాలింగం, వడ్ల రాములు, గోపాల్, కన్న మహేష్,కృష్ణ, శేఖర్,మాసుల నరేష్,నర్సింలు, సంతోష్ నాయక్,నల్లకంటి వెంకటయ్య, పీర్జాపూర్ రమేష్ యాదవ్, శ్రీరాములు యాదవ్,గడ్డమిది శేఖర్,సత్యమ్మ, సులోచన, శ్రీనివాస్ గౌడ్, గోపాల్, జై. యాదయ్య, ఎ.రాజు, యాదయ్య,లక్ష్మి దేవిపల్లి శేఖర్, వెంకటేష్, ఎల్లప్ప, వెంకటేష్,మల్లేష్, తూంపల్లి సురేష్,డ్. శ్రీనివాస్ రెడ్డి, చౌదరి గూడ యాదయ్య,దిక్షిత్ రెడ్డి,ముకుంద రెడ్డి,చెందు,వడ్డె శ్రీకాంత్,రాందాస్ నాయక్, సురేష్, వెంకటేష్,బాలు నాయక్, రవి నాయక్, రమేష్ నాయక్,వడ్డె మల్లేష్,.శ్రీను, రమేష్,శ్రీధర్,ఆమెర్, రఫిక్, సోహెల్, బాలయ్య, డి.శ్రీను, రమేష్,గ్రామ పెద్దలు ఎతీం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సొంత ప్లాటును రిజిస్ట్రేషన్ చేసి సంఘానికి అందజేత

**ఎస్సీ బేడ బుడగ జంగం సంఘానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థల విరాళం**





**నందిగామ, జూన్ 04(ప్రజాజ్యోతి):**దఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎస్సీ బేడ బుడగ జంగం సంఘానికి తన సొంత స్థలాన్ని విరాళంగా అందజేశారు. బుధవారం షాద్‌నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి స్వయంగా హాజరైన ఎమ్మెల్యే, దస్తావేజులపై సంతకాలు చేసి 120 చదరపు గజాల స్థలాన్ని సంఘం పేరున రిజిస్ట్రేషన్ చేయించారు. చేగూర్ రోడ్డులోని విశ్వసాయి వెంచర్‌లో ఉన్న ప్లాటును సంఘానికి అందజేస్తూ ఎమ్మెల్యే తన పెద్ద మనసును చాటుకున్నారు. రిజిస్ట్రేషన్ పత్రాలను ఎస్సీ బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్, ఉపాధ్యక్షుడు సదుల ముత్యాలు తదితరులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో తమకు సహాయం చేస్తానని ఇచ్చిన మాటను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిలబెట్టుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంఘ అభివృద్ధికి ఆయన అందించిన సహకారం చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్, ఉపాధ్యక్షుడు సదుల ముత్యాలు, కళ్లే ఉషయ్య, సలహాదారులు వానరాసి యాదయ్య, సదుల పెంటయ్య, సదుల నర్సింలు, తూర్పాటి జంగయ్య, సదుల బాలకృష్ణ, సదుల అంజయ్య, నాగుల పెంటయ్య, ప్రధాన కార్యదర్శి సదుల యాదయ్య, సదుల రామస్వామి, కోశాధికారి వానరాసి స్వామి, తూర్పాటి మేగలయ్య, కోఆర్డినేటర్ వానరాసి జగన్, కళ్లేం వెంకటయ్య, సాంస్కృతిక కార్యదర్శి తూర్పాటి దశరథ్, మిరియాల సోమయ్య, తూర్పాటి మల్లేష్, కార్యదర్శులు మొగుటం నర్సింలు, మొగుటం మల్లేష్, కళ్లేం లింగం, సిరివాటి మల్లేష్, తూర్పాటి యాదయ్య, కళ్లేం జగన్ తదితరులు పాల్గొన్నారు..

# మాదాపూర్ సర్కిల్ లో ఎటువంటి పర్మిషన్ లేకుండా భారీ అక్రమ నిర్మాణాలు










**-సర్కిల్ మారిన పనితీరు మారడం లేదు**

**శేరిలింగంపల్లి, జూన్ 04 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మాదాపూర్ సర్కిల్లో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమాకు ఏమీ తెలియదు అన్నట్లు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా ఎటువంటి పరిమిషన్ లేకుండా ఏడు ఎనిమిది అంతస్తులు నిర్మిస్తున్న సీఎంసి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.మాదాపూర్ అయ్యప్ప సొసైటీ, చంద్ర నాయక్ తండా, సర్వే ఆఫ్ ఇండియా,తదితర ప్రాంతాలలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి.ఎటువంటి పరిమిషన్ లేకుండా సెల్లార్ లతో సహా భారీగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు.అధికారులు మారిన సర్కిల్ మారిన పనితీరు మారడం లేదని పాత అధికారుల బాటలోనే కొత్త సీఎంసి అధికారులు నడుస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. స్థానిక ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పలు పత్రికలలో వార్తలు ప్రచురించిన వాట్సప్ ల ద్వారా వారి దృష్టికి తీసుకెళ్లిన స్వయంగా తెలిపిన ముడుపులకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యం. తమకు రావలసింది వస్తుంది ఎవరు ఎన్ని అంతస్తులు వేసిన డోంట్ కేర్ మాది మాకు వస్తే చాలు అని భ్రమలో అధికారులు నిద్ర మత్తులో ఉన్నారు. అయ్యప్ప సొసైటీలో అన్ని కమర్షియల్ నిర్మాణాలే హాస్టల్లో, కాలేజీలు, పాఠశాలలు ఐటీ కి సంబంధించిన ఆఫీసులు రెస్టారెంట్లు హోటల్లు తదితర కమర్షియల్ నిర్మాణాలే సిఎంసి అధికారులు మాత్రం వీటిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు తెలిపారు. తమకు సరైన మౌలిక వసతులు లేవని ఇటువంటి అక్రమ నిర్మాణాల వల్ల త్రాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్య ఇటువంటి సమస్యలను పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలను సిఎంసి అధికారులు రాజకీయ నాయకులు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ కమర్షియల్ అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి రావలసిన ఆదాయం భారీగా అధికారుల జేబులోకి వెళు తుందని ప్రభుత్వానికి భారీ గండి పడుతున్నాయని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. అదేవిధంగా కొందరు మధ్యవర్తులు అధికారులతో కలిసి అంతా మేమే చూసుకుంటాం మీ నిర్మాణాలకు డోకా లేదు అని చెప్పి యజమానుల దగ్గర బిల్డర్ ల దగ్గర ముడుపులు వసూలు చేస్తున్నారని గుసగుసలు వినపడుతున్నాయి.ఇప్పటికైనా సిఎంసి అధికారులు డిసి బాలకృష్ణ, ఏసీబీ సురేందర్ రెడ్డి, టీపీఎస్ సంతోష్ కుమార్ ఇట్టి అక్రమ నిర్మాణాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అరుదైన కిడ్నీ సమస్యకు మెడినోవా హాస్పటల్ పరిష్కారం





**మేడ్చల్, జూన్ 4 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ పట్టణంలోని మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌కు చెందిన మెడినోవా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అరుదైన కిడ్నీ సంబంధిత క్లిష్ట సమస్యకు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించి మరోసారి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. మేడ్చల్ జిల్లాకు చెందిన 37 ఏళ్ల నవీన్ చారి తీవ్ర ఎడమ వైపు నడుము, పొత్తికడుపు నొప్పితో ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన యూరాలజీ నిపుణుడు డాక్టర్ బి.నితేష్ రోగికి పుట్టుకతోనే ఎడమ మూత్రపిండం నుంచి మూత్రాశయానికి ఒకటి కాకుండా రెండు మూత్రనాళాలు ఉన్నట్లు గుర్తించారు. అదనంగా మూత్ర ప్రవాహానికి అడ్డంకి ఏర్పడటంతోపాటు మూత్రపిండంలో స్టాగ్ హార్న్ రాయి ఏర్పడి మూత్రాన్ని సేకరించే భాగాన్ని పూర్తిగా మూసివేసినట్లు నిర్ధారించారు.ఈ మూడు క్లిష్ట సమస్యలను ఒకేసారి పరిష్కరించేందుకు డాక్టర్ బి. నితేష్ నేతృత్వంలోని వైద్య బృందం సుదీర్ఘ శస్త్రచికిత్స నిర్వహించింది. శస్త్రచికిత్సలో భాగంగా అదనపు మూత్రనాళాన్ని తొలగించడం, మూత్ర ప్రవాహానికి అడ్డంకిని తొలగించడం, అలాగే మూత్రపిండంలోని భారీ రాయిని విజయవంతంగా తొలగించారు.శస్త్రచికిత్స అనంతరం ప్రత్యేక వైద్య పర్యవేక్షణ, నొప్పి నియం త్రణ చికిత్సలు అందించగా రోగి ఆరోగ్య పరిస్థితి గణనీయంగా మెరుగుపడటంతో డిశ్చార్జ్ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బి. నితేష్ మాట్లాడుతూ,పుట్టుకతో వచ్చిన కిడ్నీ నిర్మాణ లోపంతో పాటు ఇలాంటి ఇతర క్లిష్ట సమస్యలు ఒకే రోగిలో కనిపించడం చాలా అరుదని తెలిపారు.

# కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్‌కు అభినందనల వెల్లువ

**స్పీక్ సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం --**

**పేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని ఆశాభావం**



**కూకట్ పల్లి, జూన్ 04 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ కి అభినందనల వెల్లువ కొనసాగుతోంది. వివిధ సామాజిక, రాజకీయ, కుల సంఘాల ప్రతినిధులు ఆయనను కలిసి శు భాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో సొసైటీ ఫర్ పొలిటికల్ ఎంపవర్మెంట్ విత్ యాక్షనబుల్ నాలెడ్జ్ సంస్థ ఆధ్వర్యంలో కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తో పాటు వైస్ చైర్మన్ పరుచూరి మురళి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అన్నే సత్యనారాయణ, డాక్టర్ గోపాలం విద్యాసాగర్, అట్టేపల్లి రామప్రభు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం కమ్మ సామాజిక వర్గ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ కార్పొరేషన్‌ను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోందన్నారు. బండి రమేష్ వంటి ప్రజా సేవా దృక్పథం కలిగిన నాయకుడికి చైర్మన్ పదవి దక్కడం సంతోషకరమని పేర్కొన్నారు. కమ్మ కార్పొరేషన్ ద్వారా సమాజంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకుంటారని కార్యక్రమంలో పాల్గొన్న కమ్మ సంఘాల ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, ఆర్థిక సహాయం వంటి అంశాల్లో కార్పొరేషన్ కీలక పాత్ర పోషించాలని వారు కోరారు. తనకు అందించిన సన్మానానికి స్పందించిన బండి రమేష్, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. సమాజంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మురళీకృష్ణ, సాయిబాబా చౌదరి, తూము వినయ్, దోనేపూడి చక్రపాణి, వాసిరెడ్డి నరేష్, మన్నె నాగమల్లేశ్వరి, చిట్టి వీరయ్య, రమేష్, విజయ సారథి, తార్నాక కమ్మ సంఘం సభ్యులు డాక్టర్ హరి చౌదరి, కొణిదల లక్ష్మీనారాయణ, ఉపేంద్ర, మల్లిబాబు, వీరబాబు, వాసు తదితరులు పాల్గొని బండి రమేష్, పరుచూరి మురళిలకు శు భాకాంక్షలు తెలిపారు.

# శామీర్ పేట్ నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన కొండ నర్సింహా రెడ్డి




**శామీర్ పేట్, జూన్ 04,(ప్రజాజ్యోతి)** శామీర్ పేట్ సీఐగా కొండ నర్సింహా రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ శ్రీనాథ్ ను మల్కాజిగిరి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన సీఐ కొండ నర్సింహా రెడ్డి సర్కిల్ కార్యా లయానికి చేరుకున్న ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా సీఐ మాట్లా డుతూ శాంతి భద్ర తల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# శ్రీ విజయ గణపతి దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ జూన్ 4(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ న్యూ వివేకానంద నగర్లో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ గణపతి దేవాలయ మండల పూజ కార్యక్రమాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఈ ఆలయాన్ని ఇంత గొప్పగా నిర్మించిన స్థానిక ఆలయ కమిటీ సభ్యులకు మరియు కాలనీవాసులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ, ఆ వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆ స్వామి వారిని ఆకాంక్షించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్థానిక పూజారులు శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుచ్చి రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు దాస్ గౌడ్, విశాల్, అనిల్ కుమార్, బుచ్చిరెడ్డి, క్రాంతి కుమార్ స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...




# షాబాద్ మండల డిప్యూటీ తాహాశీల్దార్ గా రవికుమార్

షాబాద్ జూన్ 04(ప్రజాజ్యోతి) షాబాద్ మండల డిప్యూటీ తాహాశీల్దారుగా రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన పరిపాలనా బదిలీలు, నియామకాలలో భాగంగా ఆయనకు షాబాద్ మండలంలో బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని, రెవెన్యూ సంబంధిత సమస్యలను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.



# మాజీ మంత్రివర్యులు హరీష్ రావు కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ జూన్ 4(ప్రజా జ్యోతి)** మాజీ మంత్రివర్యులు హరీష్ రావు పుట్టినరోజు పర్వదిన సందర్భంగా గచ్చిబౌలిలోని తన నివా సంలో మర్యాద పూర్వ కంగా కలిసిన కుత్బు ల్లాపూర్ నియో జకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అభివృద్ధిని ఓర్వలేక ఎమ్మెల్యే గాంధీ వ్యక్తిగతంగా కిచపరిస్తే చూస్తూ ఉరుకోమ్ కబర్ధర్ జిల్లా గణేష్ నేత

**కుత్బుల్లాపూర్ జూన్ 4(ప్రజా జ్యోతి)** శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ శంశిగూడా ప్రాంతంలో మీడియా మిత్రుల సమావేశం డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ పాల్గొన్నారు ఈ సమావేశంలో భాగంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ తీవ్రంగా అనిల్ రెడ్డిని హెచ్చరించడం జరిగింది. ఎమ్మెల్యే గాంధీ గడిచిన నెల రోజుల వ్యవధిలో పలుమార్లు ఆల్విన్ డివిజన్ వచ్చిన విషయం కలుండి చూడలేని నువ్వు మా నాయకుడి పట్ల అనుచిత వ్యాఖ్యలు తిరవంగా కదిస్తునం. వంద ఫీట్ల రోడ్డు మరియు ఎల్లమ్మ చెరువు సుందరికారణ పనుల నిర్మాణంలో భాగంగా వెలువడిన డ్రైనేజి సమస్యను పెద్దది చేసి ఎమ్మెల్యే గాంధీని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి రాజకీయ లబ్ది పొందలనుకున్న అనిల్ రెడ్డి కబర్ధర్, ధర్నాలు పేరుతో ట్రాపిక్ సమస్య సృష్టించి పోలీస్ అధికారు కర్తవ్యాన్ని భంగం కలిగిచి వారి మాటను వినకుండా గుండల్లాగా వారిపైన దురుసుగా ప్రవర్తిస్తూ అధికారులని నెట్టివేయడం చట్టాన్ని అతిక్రమిచినవారు మీరు కదా, నీవు రాజకీయంగా ఎదగాలి అనుకుంటే ప్రజాసమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్య సాధ్య అసాధ్యలనుతెలుసుకొని పరిష్కర మార్గం చూపితే ప్రజలు అర్పిస్తారు కానీ వ్యక్తిగత రాజకీయాలకొరకు ప్రజలను ఇబంది పెడితే చూస్తూ ఉరుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సిందంగా లేరు ఎల్లమ్మ చెరువు పూడికతీత వచ్చే వర్షాకాలంలోపు చేయాలన్నదే మా ఎమ్మెల్యే గాంధీ ఉద్దేశం ఒక సారి వర్షాలు పడి చెరువులో వర్షపు నీరురాక మురుగు నీరు వస్తే సంవత్సర కాలం పాటు మురుగు నీటి దుర్వాసనతోపాటు దోమల బెడదతో చుట్టుపక్కల జనాలు నివసించలేని పరిస్థితి అది మన కళ్లరా చూసినం రెండోపక్క రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న పేద మధ్యతరగతి ఇంటి యజ మానులను ఎమ్మెల్యే గాంధీ పిలిచి వారి కష్టా నష్టాలను విని అధికారులను ఒపించి టీడీఆర్ ఇపిస్తానని మాట ఇచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు రొడ్డు విస్తరణ భాగంగా కూల్చివేతలు కొనసాగించడం జరిగింది అప్పటి వరకు గాంధీ వెంట ఉన్న అనిల్ రెడ్డి కూల్చివేతల్లో తన ఇల్లు కోల్పోవడం ఓర్వలేని వ్యక్తి మరునాడే బిఆరెస్ నాయకులతో లోపయిక్తమై అభివృద్ధిని అడ్డుకునే కార్యక్రమం చేసింది నువ్వు అనే విషయం ఆల్విన్ శంశిగూడా ప్రజలు గమనిస్తూనే వున్నారు. పది సంవత్సరాల పాలనల్లో కేటీఆర్ వచ్చి హోసింగ్ బోర్డ్ నుండి సర్దర్జి కాలనీ వరకు వంద పీట్ల రోడ్డు శాంక్షన్ చేసి విస్మరించి ఆల్విన్ కాలనీ అభివృద్ధిని అడ్డుకుంది బిఆరెస్ కాదా ఇప్పుడుకుడా బిఆరెస్ నాయకుల బంధువుల ప్రయివేట్ స్థలానికి టీడీఆర్ ఇస్తున్నపటికి ఏదోవిదంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తూ అభివృద్ధిని అడ్డుకునే కార్యక్రమం చేస్తూనే ఉన్నారు చిత్తశుద్ధి ఉంటే వారిని ఒపించాలని డిమాండ్ చేస్తున్న అలచేస్తే ఒక వారంలో డ్రైనేజి పొంగకూడా శాశ్వతంగా పైపులైన్ వేసి ప్రజలకు అంకితం చేయమని అన్నారు. రోడ్డు విస్తరణలో ఎలక్ట్రికల్ పోల్స్ అడ్డుతొలగించే కార్యక్రమం హెచ్ఎమ్ డిఏ అధికారులను సమన్వయ పరుస్తూ యుజిడి వాటర్ లైన్ సమస్యలను అధిగమిస్తూ శరవేగంగా పనులు కొనసాగుతున్న విషయం ప్రజలు చూస్తూనే ఉన్నారు ఇకనైనా కోడిగుడ్డు మీద ఈకలు పీకే కార్యక్రమ మానుకోని ప్రజా క్షేత్రంలో వ్యకిగత దూషణలు మానుకొని ప్రజల సమస్యలపైన దృష్టి సారించి ప్రజల మన్ననలు పొందితే తప్ప రాజకీయ భవిష్యత్తు ఉండదని సూచించారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో నెలకొన్న వివిధ సమస్యలను మున్సిపల్ వాట్రవర్క్స్ అధికారులు ఎవరు చెప్పిన విస్మరిచకుండా యుద్ధప్రాతికన సమస్య పరిష్కరించాలని లేని పక్షాల్లో అధికారులపైన చర్యలు తీసుకునే విదంగా మా నాయకుల దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మోడిఫైడ్ సైలెన్సర్లపై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

**. ఒక్కరోజులో 401 కేసులు .రూ.5.57 లక్షల జరిమానా.. .26 సైలెన్సర్ల స్వాధీనం**

**బోయిన్ పల్లి, జూన్ 4 (ప్రజా జ్యోతి):** శబ్ద కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించే లక్ష్యంతో మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.కమిషనరేట్ పరిధిలో మోడిఫైడ్ సైలెన్సర్లతో సంచరిస్తున్న వాహనాలపై గురువారం విస్తృత తనిఖీలు చేపట్టి భారీ ఎత్తున కేసులు నమోదు చేశారు.మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్-1, ట్రాఫిక్-2 డీసీపీల పర్యవేక్షణలో ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ సంద ర్భంగా నిబంధనలకు విరుద్ధంగా మోడిఫైడ్ సైలెన్సర్లు అమ ర్చుకున్న వాహనదారులపై 401 కేసులు నమో దు చేసి రూ.5.57 లక్షల జరిమానాలు విధించారు.అలాగే 26 మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, మోడిఫైడ్ సైలెన్సర్ల వినియోగం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాకుండా శబ్ద కాలుష్యానికి ప్రధాన కారణంగా మారుతోంది. వీటి వల్ల వృద్ధులు, రోగులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో పాటు ప్రజల ప్రశాంతతకు భంగం కలుగుతోందని పేర్కొన్నారు. నిబంధనలు పాటించాలి మోటారు వాహనాల చట్టం ప్రకారం అనుమతించిన సైలెన్సర్లనే వినియోగించాలని, నిబంధనలకు విరుద్ధంగా మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన వాహనాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. రోడ్డు భద్రత, శబ్ద కాలుష్య నియంత్రణ, ప్రజా క్రమశిక్షణ కోసం ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.




# కురుమ సంఘం సామాజిక భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ జూన్ 4(ప్రజా జ్యోతి)** 132 - జీడిమెట్ల డివిజన్ బీరప్ప నగర్ లోని బీరప్ప కామరాతి దేవాలయం సమీపంలో కురుమ సంఘం సామాజిక భవన నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పరిశీలించగా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పలు సామాజిక భవనాలను నిర్మించామని, కురుమ సంఘం సామాజిక భవనం పనులు ఇప్పటికే నిర్మాణ దశలో ఉన్నాయని, త్వరలోనే మిగిలిపోయిన పనులను పూర్తిచేసి అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఇంతకుముందు బీరప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు నార్ల కంటి బాలయ్య, మాజీ అధ్యక్షులు చంద్రయ్య, చైర్మన్ బి.నరసింహ, పెద్ద కురుమ జి.యాదయ్య సెల్వోజి జి. సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సాయి కుమార్, నార్లకంటి రామకృష్ణ, ఉపాధ్యక్షులు వి. యాదగిరి, చంద్రశేఖర్, ఈకే. శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మహేందర్, సంయుక్త కార్యదర్శి ఎన్.శంకర్, కోశాధికారి ఎన్. జగదీష్ కుమార్, వైస్ చైర్మన్ బాలరాజు, మల్లేష్, సలహాదారులు ఎన్. నాగేష్, ఎన్.పెంటయ్య, కె. అంజయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.వేణు, కుల బాంధవులు నార్ల కంటి నరసింహ, నార్ల కంటి కుమార్, నార్ల కంటి ఎట్టయ్య, విష్ణు, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సంపత్, కాలనీవాసులు వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణారెడ్డి, బాల మల్లేష్, కె. నిరంజన్, ఎన్. అశోక్, కె.చంద్రయ్య, జీడిమెట్ల డివిజన్ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ రావి నారాయణ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 04 (ప్రజా జ్యోతి)** స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ రైతాంగ సాయుద పోరాటానికి నాయకత్వం వహించిన నాయ కుడు, నల్ల గొండ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ రావినారాయణ రెడ్డి 118 వ జయంతి సందర్బంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాగోల్ సర్కిల్ పెద్ద అంబర్పేట్ పరిధిలోగల భూ పోరాట కేంద్రం పేదల సమూహం గుడిసెల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి. ఈ సందర్భంగా వారు రావి నారాయణ రెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ కార్మికులు, అనగారిన వర్గాల హక్కుల సాధన హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన మహా నాయకుడు రావినారాయణ రెడ్డి అని ఆయన సేవలు కొనియాడారు,భూ పోరాటం ద్వారా అప్పటి హైదరాబాద్ రాష్ట్రం లో ముక్యంగా నల్లగొండ ప్రాంతం లో వేలాది ఎకరాల సాగు భూమిని రైతు కూలీలకు పేదలకు పంచిపెట్టినసందర్బంగా తన వాటాగా వచ్చిన 400 వందల ఎకరాల భూమిని కూడా దానం చేసిన ప్రజా నాయకుడని గుర్తు చేశారు,1952 మొదటిసారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కంటే అధికంగా ఓట్లు సాధించాడని గుర్తు చేస్తూ ఆయన ఆశయాలగు సామాజిక న్యాయం సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం నేటితరం నాయకులు కృషి చేయాలనీ, ఆయనను తెలంగాణ యువత ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్బంగా పిలునిచ్చారు, ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి,మండలపార్టీ సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహా, మండల కార్యవర్గ సభ్యులు పొన్నాల యాదగిరి, కాటి అరుణ, తైలి మధు, దౌల రాములు, సైదులు ముదిరాజ్, గోపి, వినోద్,ఆవుల యాదగిరి, శాయిని వీరేష్ తదితరులు పాల్గొన్నారు.




# పోచమ్మ, ఎల్లమ్మ అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి


**మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్**



**కూకట్ పల్లి, జూన్ 04 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్‌లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ--ఎల్లమ్మ ఆలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆలయాన్ని సందర్శించి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేసి మహా మంగళహారతి నిర్వహించారు. తూము శ్రావణ్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచమ్మ--ఎల్లమ్మ అమ్మవార్లు ఈ ప్రాంత ప్రజలకు కొంగుబంగారమని, అమ్మవారి కృపతో మూసాపేట్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన నిర్వాహక కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జీతరావు, బాబురావు, వెంకటేష్, తుకారాం, నరేష్ తదితరులు పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని డివిజన్ నాయ కులు, కార్య కర్తలు, అభిమా నులు పలు సేవా కార్య క్రమాలు నిర్వ హించారు. ఆదర్శ ఫౌండే షన్‌లోని అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేసి అల్పాహారం, బిస్కెట్లు పంపిణీ చేశారు. చైతన్యపురిలో 200 మందికి ఆహార పంపిణీ, న్యూ దిల్‌సుఖ్‌నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో జీహెచ్ఎంసీ కార్మికులకు చీరల పంపిణీ, కాలనీవాసులకు మజ్జిగ పంపిణీ చేపట్టారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డి కటౌట్‌కు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, శోభారాణి, సాయి ప్రశాంత్, చింటు, జలంధర్, పులి కిరణ్, నరేష్, శ్రీధర్, గణేష్, అఖిల్, నాగరాజు, వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com